TGTEL/25/A4111

# మంచితనం

జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక




manchithanamjournalist.online

మంగళవారం, ఆగస్టు 04 2026 , సంపుటి : 03 సంచిక : 18 - పేజీలు - 8 వెల : 5 రూ/..

## నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్

# శస్త్రచికిత్సలు పూర్తి

**హైదరాబాద్, ఆగస్టు 3 :** నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయ్యాయని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్? డైరెక్టర్? రాహుల్? దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానించారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని సీఎం పేర్కొన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందని చెప్పుకొచ్చారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలు: దామోదరనిమ్స్‌లో రెండున్నరేళ్లలో 1,000 రొబోటిక్ సర్జరీలు పూర్తి అయ్యాయని తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహా వ్యాఖ్యానించారు. ఈరోజు (సోమవారం) రాష్ట్ర సచివాలయంలో నిమ్స్ వైద్య



బృందం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారిని మంత్రి దామోదర అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడారు. ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికే 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల ను నిమ్స్ పూర్తి చేసిందని వెల్లడించారు. దక్షిణ భారత ప్రభుత్వ రంగంలో తొలి రొబోటిక్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్‌ను నిమ్స్ చేసిందని మంత్రి దామోదర చెప్పుకొచ్చారు. 90 శాతానికి పైగా రొబోటిక్ సర్జరీలు ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఉచితమని తెలిపారు. యూరాలజీలో 590, గ్యాస్ట్రోలో 248, ఆంకాలజీలో 162 రొబోటిక్ సర్జరీలు జరుగుతాయని వివరించారు. ఎంఎన్‌జే లోనూ విజయ వంతంగా రొబోటిక్ సర్జరీలు నిర్వహి స్తున్న ట్లు చెప్పుకొచ్చారు. కొత్త టిమ్స్, గాంధీ, ఉస్మానియాలో రొబోటిక్ ఆపరే షన్ థియేటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ స్థాయి వైద్య సేవల ను అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

## ఆ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం

# సంతోషకరం



**ఢిల్లీ, ఆగస్టు 3 :** డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల.. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచర్ల -2 బ్లాక్ సింగరేణి సిగలో చేరిన సందర్భంలో.. డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే దక్కేలా చొరవ తీసుకోవాలని కార్మికులు, యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయని ప్రస్తావించారు. ౌఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి వచ్చే విధంగా అన్ని రకాలుగా బాధ్యత వహిం చానని తెలిపారు. తాను కేంద్ర మంత్రిగానే కాకుండా తెలంగాణ బిడ్డగా.. సింగరేణి శ్రేయస్సు, అభివృద్ధి, సింగరేణి కార్మికులను ప్రేమించే వ్యక్తిగా ప్రత్యేక కృషి చేశానని చెప్పుకొచ్చారు. 25 ఏళ్లపా టు ఈ మైన్ నడుస్తుంది. తన సహకారం ఫలితంగా సింగరేణి విజయం సాధించడం చాలా సంతోష కరమైన విషయమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో (3 ఆగస్టు, 2026) వేలం ప్రక్రియ పూర్తయిపోయిందని వెల్లడించారు. ఈ విధానంలో సింగరేణి సంస్థకు మణుగూరు ౌఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన సింగరేణి సంస్థ.. ఈ డిప్ సైడ్ బ్లాక్ వల్ల సుమారు 180 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల చొప్పున 25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుందని స్పష్టం చేశారు.

## జోగినిలకు ప్రత్యేక గుర్తింపు..

# గుర్తింపు కార్డులు జారీ చేస్తాం



**హైదరాబాద్, ఆగస్టు 3:** లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటనలు చేశారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు, గుర్తింపు కార్డుల జారీతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ తెలంగాణ ప్రజలందరికీ శుభదినమని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈసారి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడం తో కొంత ఒత్తిడి ఏర్పడినా, దర్శనాలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని వారు కోరిన విషయాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో జోగినిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, వారికి గుర్తింపు కార్డులు జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. అలాగే మున్సిపల్ ఎన్నికల్లో వారిని కో-ఆప్షన్ సభ్యులుగా తీసుకునే దిశగా కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అమ్మవారికి సేవ చేసే వారికి మూడు శాఖల సమన్వయంతో లాల్‌దర్వాజా బోనాల సందర్భంగా మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తామని, జోగినిలకు అధికారిక గుర్తింపు కల్పించే అంశంపై సంబంధిత మంత్రితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

### వాటిపై వివరణ ఇచ్చేందుకు మోదీ, అమిత్ షా సభకు రావాలి



**న్యూ ఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. ఇటీవల జరిగిన విద్యార్థుల నిరసనల అణచివేత, అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం వంటి అంశాలపై ప్రభుత్వ వైఖరిని వివరించేందుకు ప్రధాని మోదీ, అమిత్ షా పార్లమెంట్‌కు రావాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై ఇరువురు సభకు వచ్చి తమ అభిప్రాయాలను తెలియజేయాలని తాము కోరుతున్నామని తెలిపారు. ఈ అంశాలపై మోదీ, అమిత్ షా తమ వైఖరి ఏంటో తెలియజేయాలని కోరారు. ఈ మేరకు ప్రముఖ వార్తాసంస్థతో ఏఎన్ఐతో మాట్లాడుతూ ఖర్గే వ్యాఖ్యానించారు. దిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జులై 20న విద్యార్థులు చేపట్టిన నిరసనలను మోదీ ప్రభుత్వం నిర్వహించిన తీరును మల్లికా ర్జున ఖర్గే తప్పుపట్టారు. "దిల్లీలో విద్యార్థుల నిరసనల సమయంలో స్టూడెంట్స్‌పై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు.

## నేను సంతోషంగా లేను..

# తీవ్ర ఆగ్రహంతో ఉన్నాను

**సికింద్రాబాద్ :** ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ముగింపు ఘట్టానికి చేరుకుంది. బోనాల ఉత్సవాల్లో అత్యంత కీలకమైన సంప్రదాయ 'రంగం' కార్యక్రమంలో మాతంగి స్వర్ణలత పచ్చిండీ (మట్టికుండ) పై నిలబడి అమ్మవారి భవిష్యవాణిని వినిపించారు. ఆలయంలోకి ప్రవేశించిన ఆమె తీవ్ర భావోద్వేగానికి, ఆగ్రహానికి లోనై మాట్లాడటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. తన ప్రశ్నలకు ఎవరూ సరైన సమాధానం చెప్పడం లేదని, చెప్పిన మాటలను ఆచరించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ అమ్మవారు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట ఏదీ?.. నేను ఆగ్రహంతో ఉన్నాను. రంగం భవిష్యవాణిలో స్వర్ణలత మాట్లాడుతూ అధికారుల తీరుపై, ప్రజల ప్రవర్తనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.. నేను సంతోషంగా రాలేదు.. తీవ్ర ఆగ్రహంతో వచ్చాను! గత రెండేళ్లుగా నా విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని చెబుతున్నారు తప్ప ఇప్పటివరకు ఆ పని పూర్తి చేయలేదు. మీపై నాకు కోపం ఉన్నప్పటికీ, ఎలాంటి ప్రమాదాలు రాకుండా నేనే కాపాడుకుంటూ వస్తున్నాను. ఇప్పటికైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోండి. మరో ఆరు నెలల్లో నా విగ్రహ ప్రతిష్ఠాపన పూర్తి చేయాలి. అది పూర్తయితే మీరు కోరినవన్నీ నెరవేర్చి మేలు చేస్తాను. భారీ వర్షాలు, అగ్నిప్రమాదాల హెచ్చరికఈ ఏడాది ప్రకృతి విపత్తులు సంభవించే అవకాశముందని భవిష్యవాణిలో స్పష్టం చేశారు.. వర్షాలు ఌ వరదలు: ఈ సంవత్సరం వర్షాలు కుంభవర్షాల్లా కురుస్తాయని, భారీ వర్షాలు ఇంకా వరదల వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయే, కొట్టుకుపోయే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. ప్రమాదాలు: ఆకస్మిక అగ్నిప్రమాదాలు, తీవ్ర ప్రాణనష్టాలు జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అయితే పాడిపంటలు మాత్రం సమృద్ధిగా బాగుంటాయని ఓదార్చారు.



## డేటా ఆధారిత పాలనకు

# ప్రాధాన్యం ఇవ్వాలి



**అమరావతి, ఆగస్టు 3 :** అన్ని శాఖల్లో డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్‌టీ జీఎస్‌లో డేటా ఆధారిత నిర్ణయాలపై సీఎం చంద్రబాబు (సోమవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. పై అధికారులకు సీఎం మార్గ నిర్దేశం చేశారు. సీఎం సమీక్షకు ఏపీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, ఐటీ, ఆర్‌టీజీ ఎస్, వ్యవసాయం, మున్సిపల్, సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆర్‌టీజీ ద్వారా పాలన మరింత సమర్థవంతంగా, సులభంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయాలతో డేటా వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు. ఆయా శాఖల వారీగా డేటా సమన్వయంపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డిపై ప్రభుత్వం ఒత్తిడి చేసిన

# మాట వాస్తవం



**హైదరాబాద్, ఆగస్టు 3:** దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఒత్తిడిలో ఉన్న మాట వాస్తవం.. ఆయనపై రేవంత్ సర్కార్ ఒత్తిడి చేసిన మాట వాస్తవమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కొంత మంది ప్రభుత్వంలో ఉన్న వెదవలు ఆయన చేస్తున్న దాడిని, విమర్శలను తట్టుకోలేకపోయారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. పెద్దిసుదర్శన్ రెడ్డి ఇదే భవన్ నుంచి ఇదే సీట్‌లో కూర్చొని సివిల్ సప్లై స్కాంను బయటపెట్టారు. ఇదే సీట్‌లో కూర్చొని విద్యాశాఖలో జరిగిన బంకర్ బెడ్స్ కుంభకోణాన్ని బయటపెట్టారు. మా సుదర్శన్ రెడ్డి అంతటితో ఆగకుండా ఆ కాగితాలు, ఆధారాలు తీసుకెళ్లి ఈడీ ఆఫీస్‌కు వెళ్లి అక్కడ ఇచ్చారు. తర్వాత సుప్రీంకోర్టుకు పోయాడు. బాధాకరమెక్కడంటే సుదర్శన్ రెడ్డి చనిపోయిన మరునాడు మాకు సుప్రీంకోర్టు నుంచి కొంత రిలీఫ్ వచ్చింది.. గైడెన్స్ కూడా వచ్చింది. వీరికి నోటీస్ వచ్చింది. ఇది వాస్తవం ఈ రాష్ట్రంలో మా నాయకులెవరినీ కూడా వేధించకుండా, టార్చర్ చేయకుండా ఈ ప్రభుత్వం లేదు. దురదృష్టవశాత్తు సుదర్శన్ రెడ్డి విషయంలో అన్యాయం జరిగింది. మీరు చూశారు కదా.. అన్నారు. బీసీ రిజర్వేషన్లు మోదీ ఆపారని రేవంత్ రెడ్డి బుకాయిస్తున్నడు. నువ్వు చేసిన తీర్మానం.. చిత్తు కాగితం. విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కేలా రేవంత్ వ్యాఖ్యలు. విద్యా హక్కు చట్టాన్ని తెచ్చింది సోనియా గాంధీ. ఉద్యోగాలు తగ్గిపోయాయి. 7 వేల ఐటీ ఉద్యోగాలు పోయాయి. ఎందుకు పోయా యో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. సీఎం రేవంత్, విద్యా శాఖ అట్టర్ ఫ్లాప్. అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే రేవంత్ అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారన్నారు.

## న్యాయమూర్తుల సంఖ్య సవరణ

# బిల్లు ఆమోదం



**ఢిల్లీ:** లోక్‌సభలో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య సవరణ బిల్లు-2026 ఆమోదం పొందడంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు హర్షం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టులో దాదాపు లక్ష పెండింగ్ కేసులు ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు కేంద్రం చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఒక్క సంవత్సరంలో 65 వేల కేసులను డిస్పోజ్ చేస్తే.. 75 వేల కొత్త కేసులు నమోదవుతున్నాయని ఈ సందర్భంగా ఎంపీ తెలిపారు. దీంతో కేసుల విచారణను వేగవంతం చేయాలనే లక్ష్యంతోనే సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు బిల్లును కేంద్రం తీసుకొచ్చిందని రఘునందన్ రావు చెప్పుకొచ్చారు. జడ్జిల సంఖ్య పెంపుతో కక్షిదారులకు ఇబ్బందులు కలగకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుందని ఎంపీ రఘునందన్ రావు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2019లో ఒకసారి, ఇప్పుడు మరోసారి జడ్జిల సంఖ్య పెంచారని తెలిపారు. దేశ ప్రజలకు వేగంగా న్యాయం జరగాలనే ఉద్దేశంతోనే ఈ బిల్లులను కేంద్రం తీసుకొచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు కేంద్రం రూ.7 వేల కోట్లు ఖర్చు చేసిందని ప్రశంసించారు. కొలిజియం విధానానికి వ్యతిరేకంగా సర్వీస్ కమిషన్ తీసుకురావాలని గతంలో ప్రయత్నం జరిగిందని, అయితే సుప్రీంకోర్టు దానిని కొట్టివేసిందని రఘునందన్ రావు గుర్తు చేశారు.

మంగళవారం,
ఆగస్టు 04 2026

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక



# సిద్దిపేట జిల్లా పూసల చైతన్య వేదికకు నూతన సారథ్యం.

- అధ్యక్షుడిగా తుపాకుల దుర్గేశం.
- ప్రధాన కార్యదర్శిగా ముద్రకోళ్ల యాదగిరి.
- సహా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.





**సిద్దిపేట ఆగష్టు 3**
సిద్దిపేట జిల్లా పూసల చైతన్య వేదిక నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పూసల చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పన్నీరు నాగేశ్వర్ రావు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా తుపాకుల దుర్గేశం, ప్రధాన కార్యదర్శిగా ముద్రకోళ్ల యాదగిరి, కోశాధికారిగా గుంటుపల్లి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోనేటి సంతోష్, గౌరవ అధ్యక్షుడిగా గుంటుపల్లి శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు దుర్గేశం,ప్రధాన కార్యదర్శి యాదగిరి లు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా పూసల సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు సభ్యుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సామాజిక అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అందరి సహకారంతో సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- పీజీఆర్ఎస్‌లో 189 వినతుల స్వీకరణ
- పెండింగ్ అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి
- ప్రతి అర్జీదారుతో మాట్లాడిన తర్వాతే నివేదికలు ఇవ్వాలి
- భూ, సర్వే సమస్యలు, ఎరువుల పంపిణీ, ఫార్మ్ పాండ్స్ పనులపై జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ ఆదేశాలు






**విజయవాడ: ఆగస్టు 03,2026.**
ప్రజల సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ పేర్కొన్నారు. విజయవాడ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. కార్యక్రమంలో మొత్తం 189 వినతులు నమోదు కాగా, అందులో అత్యధికంగా 78 వినతులు రెవెన్యూ శాఖకు సంబంధించినవని తెలిపారు. ప్రజల నుండి అందిన ప్రతి వినతిని నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను ప్రత్యేక ప్రాధాన్యతతో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యలపై స్పందన వేగవంతమైతేనే ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుందని అన్నారు. జిల్లాలో భూ వివాదాలు, సర్వే సమస్యలు, రెవెన్యూ అంశాలపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నందున సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. పీజీఆర్ఎస్ పోర్టల్‌ను నిరంతరం పరిశీలిస్తూ పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ 1100 టోల్ ఫ్రీ సేవ ద్వారా అందుతున్న ఫిర్యాదులను అత్యంత బాధ్యతతో పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి అర్జీదారుతో నేరుగా మాట్లాడిన అనంతరమే ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. ప్రజల్లో 1100 సేవలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తును కూడా నిర్లక్ష్యం చేయరాదన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను సక్రమంగా పరిష్కరించకపోవడం వల్ల ఒకే సమస్యపై పలుమార్లు అర్జీలు వస్తున్నాయని పేర్కొంటూ, నాణ్యమైన పరిష్కారాలపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. గత నవంబర్, డిసెంబర్ నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న భూ సర్వేలను వాతావరణం అనుకూలించిన వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజల నుంచి అధిక సంఖ్యలో అర్జీలు కలెక్టరేట్‌కు రావడం స్థానిక స్థాయిలో ఫిర్యాదుల పరిష్కారం సరిగా జరగడం లేదనే విషయాన్ని సూచిస్తోందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం మండలాల వారీగా గ్రీవెన్స్ పరిష్కారాన్ని నిరంతరం సమీక్షిస్తోందని, ఆర్డీవోలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భూమి సరిహద్దులు, రికార్డులు లేదా భూ హక్కులకు సంబంధించిన ప్రతి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని, సమస్య చిన్నదైనా అత్యున్నత ప్రాధాన్యతతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో ఎరువుల డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో అన్ని ఎరువుల దుకాణాలు, సహకార సంఘాలు ఉదయం 6.00 గంటలకే ప్రారంభం కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కువ మంది రైతులు వచ్చే కేంద్రాల వద్ద టెంట్లు ఏర్పాటు చేసి నీడతో పాటు తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రతి ఎరువుల దుకాణం, సొసైటీ వద్ద ధరల పట్టికతో పాటు కలెక్టరేట్ ఫోన్ నంబర్‌ను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. డివిజనల్ రెవెన్యూ అధికారులు, తహశీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు ప్రతిరోజూ ఎరువుల విక్రయాలను పర్యవేక్షిస్తూ అక్రమాలు, డైవర్షన్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూగర్భ జలాల పెరుగుదలకు ఫార్మ్ పాండ్స్ కీలకమని పేర్కొన్న కలెక్టర్, వర్షాకాలం ప్రారంభమైనందున మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్స్ పనులను ప్రతి మండలంలో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాబోయే నెల రోజుల పాటు ఆర్డీవోలు, ఎంపీడీవోలు ఈ పనులను ప్రతిరోజూ పర్యవేక్షించి వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. ఆత్కూరు గ్రామానికి చెందిన కౌలు రైతులు సాగుదారు హక్కు పత్రాలు (జజ=జ కార్డులు) అందలేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రీ-సర్వే ప్రక్రియకు సీసీఆర్సీ కార్డుల పంపిణీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సంబంధిత రైతులకు ఈరోజే సీసీఆర్సీ కార్డులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, రీ-సర్వే ప్రక్రియ వేరుగా కొనసాగుతుందని, సాగుదారు హక్కు కార్డుల మంజూరులో ఎలాంటి ఆలస్యం ఉండదని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీ నరసింహ, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి. జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల సమస్యలకు బాలసభే వేదిక: సర్పంచ్ మద్దెల వనజ స్వామి.





**దౌల్తాబాద్, ఆగస్టు 3**
దౌల్తాబాద్ మండలంలోని గొడుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో సోమవారం గ్రామ సర్పంచ్ మద్దెల వనజ స్వామి అధ్యక్షతన బాలసభ నిర్వహించారు. బాలల కోసం బాలలే నిర్వహించుకునే ఈ సభలో విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మద్దెల వనజ స్వామి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల, పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావం పెంపొందించేందుకు బాలసభలు ఎంతో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, ప్రధానోపాధ్యాయులు బాల్‌రెడ్డి, వార్డు సభ్యులు దుర్గని నర్సింలు, అంగన్‌వాడీ టీచర్ రేఖ నాగరాణి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వాచ్మెన్ కుటుంబానికి ఆర్థిక చేయూత



**వలిగొండ ఆగస్టు 3** వలిగొండలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గత మూడు సంవత్సరములుగా వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తున్న కట్టంగూరి నర్సయ్య గౌడ్ ఇటీవల అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ మరియు ఉపాధ్యాయ బృందం మానవతావాద దృక్పథంతో స్పందించి సోమవారం జరిగిన దశదిన కర్మలో పాల్గొని ,నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి తమవంతుగా ఇరవై ఒక్క వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలేపాక నాగేందర్ ,కే సైదా రెడ్డి ,ఐ గోపి ,ఏ శ్రీనివాస్ ,జె విజయనిర్మల ,కే వెంకటేశ్వర్లు ,పి స్వామి, కె నవీన్ కుమార్ ,సిహెచ్ కవిత ,ఆర్ శివాజీ ,ఏ చంద్రకళ ,ఎం మల్లేశం, కే లక్ష్మి, ఇ. వెంకటేశం ,గులాం జిలాని ,ఎస్ లింగయ్య ,జీ స్వామి రాజ్ ,ఎం శారద బి రవీందర్ ,ఎం డి . అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ ఉప ఎన్నికల్లో బీజేపీ ఓటమి!

**జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ ఘన విజయం!**



**మంచితనం జర్నలిస్ట్ :**
దేశ రాజకీయాల్లో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్తగా పేరు గాంచిన జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్, ప్రత్యక్ష ఎన్నికల తొలి పోరులోనే సంచలన విజయం నమోదు చేశారు. బిహార్‌లోని అత్యంత ప్రాధాన్యత కలిగిన బంకీపూర్ అసెంబ్లీ నియోజక వర్గ ఉపఎన్నికలో ఆయన ఘనవిజ యం సాధించారు. బీజేపీ అభ్యర్థి, తన సమీప ప్రత్యర్థి అయిన నీరజ్ కుమార్ సిన్హాపై 20 వేల ఓట్లకు పైగా భారీ మెజార్టీతో విజ యాన్ని అందుకొని తొలిసారి చట్టసభలో అడుగుపెడుతున్నారు.బంకీపూర్ నియోజక వర్గం నుంచి వరుస గా ఐదుసార్లు ఎమ్మె ల్యేగా గెలిచిన నితీన్ నబిన్ 2026 ఏప్రిల్ లో రాజ్యసభకు ఎన్నికవ్వడంతో ఈ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. బీజేపీ తరఫున నీరజ్ కుమార్ సిన్హా, ఆర్జేడీ తరఫున రేఖా కుమారి గుప్తా బరిలోకి దిగారు. జులై 30న పోలింగ్ జరగ్గా, ఆగస్టు 3న ఫలితాలు వెల్లడయ్యాయి.1995 నుంచి బీజేపీకి తిరుగులేని కంచు కోటగా ఉన్న ఈ స్థానంలో మరోసారి గెలుపు ఖాయమని భావించిన కమలం నేతలకు పీకే రూపం లో ఊహించని భంగ పాటు ఎదురైంది. మొత్తం 31 రౌండ్ల లెక్కింపులో తొలి రౌండ్ నుంచే పీకే స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ, రౌండ్ రౌండ్‌కూ మెజార్టీని పెంచుకుంటూ విజయాన్ని కైవసం చేసుకున్నారు.ఐక్యరాజ్యసమితిలో ప్రజారోగ్య నిపుణుడి గా పనిచేసిన ప్రశాంత్ కిశోర్, ఆ తర్వాత పొలిటికల్ కన్సల్టింగ్ సంస్థ 'ఐ-ప్యాక్' స్థాపించి రాజకీయ వ్యూహ కర్తగా మారారు. 2014 మోదీ ప్రచారం, 2015 బిహార్ మహాఘట్ బంధన్, 2019 ఏపీ వైఎస్సార్‌సీపీ, 2021 బెంగాల్ టీఎంసీ విజయాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు.

# కేబుల్ ఛానళ్లకు అక్రెడిటేషన్లు వెంటనే ఇవ్వాలి

-సమస్యను తక్షణమే పరిష్కరించాలి
-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య





**మంచితనం జర్నలిస్ట్ హైదరాబాద్ :**
రాష్ట్రవ్యాప్తంగా కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళలో పనిచేస్తున్న జర్నలిస్టులకు వెంటనే అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులతో కలిసి సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ ముకుంద రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అక్రెడిటేషన్ల ప్రక్రియ ప్రారంభమై నాలుగైదు నెలలవుతున్నా, ఇంతవరకు అర్హులైన జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులు అందలేదని, ముఖ్యంగా కేబుల్ ఛానళ్ళకు సంబందించిన జర్నలిస్టులకు ఒక్క కార్డు కూడా ఇవ్వలేదని మామిడి సోమయ్య అన్నారు. ఇప్పటివరకు అనేక కొర్రీలు పెట్టి కేబుల్ ఛానళ్ళ అక్రెడిటేషన్ కార్డుల సమస్యను పరిష్కరించలేదని, జిల్లాల్లో డీపీఆర్వోలు కేబుల్ ఛానల్ జర్నలిస్టులను ఇబ్బందులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. అన్ని అర్హతలున్న కేబుల్ ఛానళ్ళకు వెంటనే అక్రెడిటేషన్ కార్డులివ్వాలని, జిల్లా కేంద్రంలో స్టూడియో ఉండాలన్న నిబంధనను సడలిస్తూ సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎంఐబీ రిజిస్ట్రేషన్ తో ఐపీ బాక్స్ ల ద్వారా నడుస్తున్న అన్ని ఛానళ్ళకు కూడా అక్రెడిటేషన్ కార్డులివ్వాలని మామిడి సోమయ్య కోరారు. కేబుల్ ఛానళ్ళ అక్రెడిటేషన్ల సమస్య అతి త్వరలోనే పరిష్కారమవుతుందని స్పెషల్ కమీషనర్ ముకుంద రెడ్డి అన్నారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టులందరికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో-కన్వీనర్ ఆర్.శ్రీనివాస్ గౌడ్, కేబుల్ ఛానళ్ళ ప్రతినిధులు మహ్మద్ షఫీవుద్దీన్, జీవన్ కుమార్ గౌడ్, ఫారూఖ్ పటేల్, జూలూరు సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే
## భర్తీ చేయాలి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**హైదరాబాద్ :** యువతకు ఇచ్చిన హామీ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నిం టినీ వెంటనే భర్తీ చేయా లని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్ది రాజు రవిచంద్ర డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చాక ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని బీజేపీ, 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామంటూ కాంగ్రెస్ పార్టీలు నిరుద్యోగ యువత కు,విద్యార్థులకు కల్లబొల్లి కబుర్లు చెప్పా యన్నారు. కాంగ్రెస్ సర్కార్ జాబ్ కేలండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీకి ఎటువంటి నోటిఫి కేషన్లు జారీ చేయకపోవడంతో ఖమ్మం జిల్లా న్యూలక్ష్మీపురంకు చెందిన వేణుకుమార్ ఆత్మ హత్యకు పాల్పడడం తీవ్ర విచార కరమన్నా రు.దవాఖానలో చికిత్స పొందుతున్న ఆయన త్వరితగతిన కోలుకోవాలని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. కాంగ్రెస్ నాయ కురాలు ప్రియాంక గాంధీ యువ డిక్లరేషన్ పేరిట సరూర్ నగర్ స్టేడియంలో 2023 మే 8వతేదీన బహిరంగ సభ పెట్టి తాము అధికా రంలోకి వచ్చాక ఏటా 2లక్షల ఉద్యోగాలిస్తామన్న హామీని గత నెల 18న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అదే చోట జరిగిన మీటింగులో మరోసారి గుర్తు చేశారన్నారు. నిరుద్యోగులకు ప్రతి నెల 4వేల చొప్పున భృతి అందజేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొనడాన్ని ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు.కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో 10వేల ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదని, పోలీస్ శాఖలో 20వేల ఖాళీలు ఉంటే కేవలం 7,400 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వడంతో యువత మండపడుతున్నదన్నారు. విద్యార్థులు, యువత, అధ్యాపకులను ఉద్దేశించి క్రిమినల్ వేస్ట్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడాన్ని ఎంపీ రవిచంద్ర తప్పుబట్టారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటి భర్తీకి నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.

పేద కుటుంబానికి చెందిన వేణుకుమార్ వెంటనే కోలుకునేందుకు మెరుగైన వైద్య సేవలందించడంతో పాటు పక్కా ఇంటిని నిర్మించి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. బీఆర్ఎస్ అండగా ఉంటుందని, అధికారంలోకి వచ్చాక ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటినీ భర్తీ చేస్తుందని ఎంపీ వద్దిరాజు హామీనిస్తూ.. ఆత్మహత్యలకు పాల్పడకుండా మరింత శ్రద్ధతో తమ చదువులు కొనసాగించాల్సిందిగా విద్యార్థులు, యువతకు హితవు పలికారు.

# తెలుగు హిందీ పీఈటీలను అప్‌గ్రేడ్
## చేయాలి గెడెం శ్యాంసుందర్



**ఇంద్రవెల్లి:** తెలుగు, హిందీ గ్రేడ్ 2, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆది లాబాద్ జిల్లా అధ్యక్షుడు గెడెం శ్యామ్‌సుందర్ కోరారు. ఏటీఏ ఇంద్రవెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గ్రేడ్ 2 తెలుగు, హిందీ, వ్యాయామ ఉపాధ్యాయ 423 పోస్టులను అప్‌గ్రెడేషన్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నా రు. ఈ విషయంపై పలుదఫాలుగా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా ఆర్థిక శాఖ నుంచి అనుమతి రాకపోవడంతో పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశా రు. ప్రభుత్వ, లోకల్ బాడీ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు అప్‌గ్రెడేషన్ ద్వారా సుమారు 11,000 పదోన్నతులు కల్పించి 30 నెలల కావస్తుందని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వం ఆదివాసీ ఉపాధ్యాయులను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు.చిన్న భూభాగమైన ఏజెన్సీ ప్రాంతానికి సంబంధించిన అనేక జీవోలు, చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని, రాష్ట్రంలో 668 మండలాల్లో 55 షెడ్యూల్డ్ ఏరియా మండలాల్లో జీవో ఎంఎస్ నబర్ 3 స్థానంలో మరొక జీవో తీసుకురావాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో రేషలైజేషన్ మినహాయింపు ఇవ్వాలని, అప్‌గ్రెడేషన్ అయిన ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్ట్ మంజూరు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు కల్పిస్తున్న హెల్త్ స్కీమ్ పూర్తి స్థాయిలో అమల్లోకి తీసుకురావాలని, పెండింగ్ పీఆర్సీ, డీఏలను తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏటీఏ జిల్లా ప్రధాన నాయకులు కే బాజీరావు, సెడ్మకీ విద్యాసాగర్, జగనక్ పుండలిక్, బి సాయి గజనం, ఆత్రం తుకారామ్ , శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సమస్యలపై ఆరోగ్య శాఖ మంత్రికి
## వేముల ప్రశాంత్ రెడ్డి విజ్ఞప్తి



**హైదరాబాద్:** సచివాలయం లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన సోమవారం ఆరోగ్య శాఖ సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా ఆరోగ్య శాఖ కు సంబంధించిన సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల వారీగా ఆరోగ్య సంబంధిత సమస్యలు, ప్రభుత్వ వైద్య సంస్థల పనితీరు, మౌలిక సదుపాయాల కల్పన, మందుల లభ్యత, వైద్యులు, సిబ్బంది అందుబాటు, ప్రజా రోగ్య సేవల మెరుగుదల తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ ఆరోగ్య శాఖ కు సంబంధించి పలు ప్రతిపాదనలు మంత్రికి అందించి మంజూరు చేయాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ప్రతిపాదనలు బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్‌గల్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఏరియా ఆస్పత్రి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వెంటనే తేవాలని , పెండింగ్‌లో ఉన్న హాస్పిటల్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. భీమ్‌గల్‌లో ప్రస్తుతం పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాహత్ నగర్ గ్రామానికి తరలించేందుకు అనుమతి మంజూరు చేయడం, రాహత్ నగర్‌లో నూతన పీహెచ్‌సీ భవన నిర్మాణానికి పరిపాలనా అనుమతి మంజూరు చేయడం గురించి విన్నవించారు. భీమ్‌గల్‌లో కొత్త పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు పరిపాలనా అనుమతి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మోర్తాడ్ మండలంలోని పాలెం లేదా తిమ్మాపూర్ గ్రామంలో కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కోసం పరిపాలనా అనుమతి మంజూరు చేయాలని కోరారుబాల్కొండ మండల కేంద్రంలో ప్రస్తుతం ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కొత్త భవన నిర్మాణానికి పరిపా లనా అనుమతి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బాల్కొండ, మోర్తాడ్‌లో కొత్త పోస్టుమార్టం భవనాల నిర్మాణానికి పరిపాలనా అనుమతి మంజూరు చేయాలని విన్నవించారు. బాల్కొండ నియోజకవర్గంలోని 24ఐ7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది మంజూరు చేయడం, ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. బాల్కొండ నియోజకవర్గంలోని తొమ్మిది ఉపకేంద్ర భవనాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న జాతీయ ఆరోగ్య మిషన్ నిధులను తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. 18 ఆరోగ్య ఉపకేంద్రాలు / ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణానికి పరిపాలనా అనుమతి మంజూరు చేసి, నిధులు విడుదల చేయాలని కోరారు. నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో మెషిన్‌ను మంజూరు చేయాలని, ఖాళీ పోస్టు లను భర్తీ చేయాలని, అత్యవసర అవసరాల కోసం నిధులు మంజూరు చేయా లని విన్నవించారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డిపై ప్రభుత్వం ఒత్తిడి
## చేసిన మాట వాస్తవం కేటీఆర్




దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఒత్తిడిలో ఉన్న మాట వాస్తవం.. ఆయనపై రేవంత్ సర్కార్ ఒత్తిడి చేసిన మాట వాస్తవమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కొంతమంది ప్రభుత్వంలో ఉన్న వెదవలు ఆయన చేస్తున్న దాడిని, విమర్శలను తట్టుకోలేకపోయారని అన్నారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. పెద్దిసుదర్శన్ రెడ్డి ఇదే భవన్ నుంచి ఇదే సీట్‌లో కూర్చొని సివిల్ సప్లై స్కాంను బయటపెట్టారు. ఇదే సీట్‌లో కూర్చొని విద్యాశాఖలో జరిగిన బంకర్ బెడ్స్ కుంభకోణాన్ని బయటపెట్టారు. మా సుదర్శన్ రెడ్డి అంతటితో ఆగకుండా ఆ కాగితాలు, ఆధారాలు తీసుకెళ్లి ఈడీ ఆఫీస్‌కు వెళ్లి అక్కడ ఇచ్చారు. తర్వాత సుప్రీంకోర్టుకు పోయాడు. బాధాకరమెక్కడంటే సుదర్శన్ రెడ్డి చనిపోయిన మరునాడు మాకు సుప్రీంకోర్టు నుంచి కొంత రిలీఫ్ వచ్చింది.. గైడెన్స్ కూడా వచ్చింది. వీరికి నోటీస్ వచ్చింది. ఇది వాస్తవం ఈ రాష్ట్రంలో మా నాయకులెవరినీ కూడా వేధించకుండా, టార్చర్ చేయకుండా ఈ ప్రభుత్వం లేదు. దురదృష్టవశాత్తు సుదర్శన్ రెడ్డి విషయంలో అన్యాయం జరిగింది. మీరు చూశారు కదా.. అన్నారు.బీసీ రిజర్వేషన్లు మోదీ ఆపారని రేవంత్ రెడ్డి బుకాయిస్తున్నడు.నువ్వు చేసిన తీర్మానం.. చిత్తు కాగితం. విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కేలా రేవంత్ వ్యాఖ్యలు.విద్యా హక్కు చట్టాన్ని తెచ్చింది సోనియా గాంధీ. మీరు తెచ్చిన చట్టాన్ని మీరే తుంగలో తొక్కుతారా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.గురుకులాల్లో 150 మంది విద్యార్థులను చంపడం కాంగ్రెస్ సక్సెసా. ఎండ్రిన్ తాగి చావండని తిట్టడం సక్సెసా..

కాంగ్రెస్ వచ్చాక తెలంగాణలో టెక్ ఉద్యోగాలు తగ్గిపోయాయి. 7 వేల ఐటీ ఉద్యోగాలు పోయాయి.ఎందుకు పోయాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.సీఎం రేవంత్, విద్యా శాఖ అట్టర్ ఫ్లాప్.అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే రేవంత్ అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారన్నారు.

# అర్హతలేని పోలీస్ కోచింగ్ సెంటర్లు
## అధిక ఫీజు వసూలుతో కుచ్చుటోపీ



**హనుమకొండ చౌరస్తా:** పోలీస్ కోచింగ్ పేరుతో కొన్ని అనధికార, ప్రైవేట్ అకాడమీలు నిరుద్యోగుల ఆశలను ఆసరాగా చేసుకుని భారీగా డబ్బులు వసూలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నాయి. శిక్షణ పొందేందుకు వచ్చే నిరుద్యోగులకు నకిలీ అకాడమీలు గాలం వేస్తున్నాయి. సరైన వసతులు, నిపుణులైన ఫ్యాకల్టీ లేకుండా ప్రకటనలు గుప్పిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భారీ ప్రకటనలు ఇచ్చి నిరుద్యోగులను ఆకర్షించి వేల రూపాయాలు వసూలు చేస్తున్నాయి. నగరంలో అనేక అకాడమీలు పోలీస్ కోచింగ్ పేరిట అధికంగా ఫీజులు వసూల్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. హనుమకొండ కిషన్‌పుర, నయీంనగర్‌లు నకిలీ కోచింగ్ సెంటర్లకు కేంద్రంగా మారాయి. కనీస నిబంధనలు, ఎలాంటి అర్హత లేకుండా అకాడమీలను నిర్వహిస్తున్నారు.రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ల ద్వారా నిర్వహించాల్సిన అకాడమీ సెంటర్లు పోలీస్ యూనిఫాం వేసి డ్యూటీలో ఉంటున్నవారే ఉచిత సేవ చేయ కుండా డబ్బులు తీసుకుని మరీ కోచింగ్ సెంటర్లు నడిపించడంపై మండిపడుతున్నారు. నాణ్యతలేని బోధన, అనుభవంలేని అధ్యాపకులతో నామమాత్రపు తరగతులు నిర్వహిస్తూ నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లు తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వంద శాతం ఉద్యోగం ఇస్తామంటూ నకిలీ వాగ్దానా లు చేయడం, తప్పుడు హామీలు ఇచ్చి అకాడమీలు నిరుద్యోగుల నుంచి సొమ్ము చేసుకుంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 7 వేల పోస్టులతో పోలీస్ నోటిఫికేషన్ ఇవ్వడంతో అకాడమీ నిర్వాహకుల పంట పండినట్లుగా భావిస్తున్నారు. ఎలాగైనా ఉద్యోగం సాధించా లనే పట్టుదలతో ఊరి నుంచి నగరానికి వస్తున్న నిరుద్యోగులు అకాడమీల పేరుతో మోసం చేసే కేసుల నిర్వాహకుల వలలో పడుతున్నారు. పలువురు నిర్వాహకులపై పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదవుతున్నాయని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఎలాంటి అర్హతలేని వారు అకాడమీలతో నిరుద్యోగుల నుంచి ఫీజుల పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### మీరు నా మాట వినట్లేదు నేను సంతోషంగా రాలేదు
#### భవిష్యవాణి వినిపించిన మాతంగి స్వర్ణలత



**సికింద్రాబాద్** సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో మాతంగి స్వర్ణలత భవిష్యవాణి(రంగం) వినిపించారు. మీరెవరూ నేను చెప్పింది ఏదీ ఆచరించడం లేదంటూ మాతంగి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడకు నేను సంతోషంగా రాలేదు.. క్రోధంతో వచ్చానని అన్నారు. మీ ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పాలని నిలదీశారు. నా విగ్రహం ప్రతిష్ట చేస్తానని మాట ఇచ్చి జరిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏ ఆపద వచ్చినా.. ప్రమాదం వచ్చినా కాపాడుతున్నానని మాతంగి స్వర్ణలత తెలిపారు. కానీ మీరు చేసే చర్యలే నాకు ఆగ్రహం తెప్పిస్తుందని అన్నారు. వావివరసలు లేకుండా ఘోరాలు జరుగుతున్నాయని.. అలాంటి వారిని వదిలిపెట్టనని అన్నారు. వారిని పాదాల కింద నలిపేస్తానని అన్నారు. ఈ ఏడాది ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాతంగి భవిష్యవాణిలో చెప్పారు.ఈ ఏడాది కుంభవర్షాలు ఉన్నాయని తెలిపారు. అగ్నిప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయని చెప్పారు. ఈ ఏడాది ప్రాణ నష్టం భారీగా జరుగుతుందని అన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

కొంతమంది కళ్లు నెత్తికెక్కి ప్రవర్తిస్తున్నారని మాతంగి స్వర్ణలత ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి ప్రవర్తన తనకు సంతోషం కలిగించడం లేదని తెలిపారు. విగ్రహ ప్రతిష్ట చేయిస్తానని మాట ఇచ్చారని.. కానీ మాట నిలబెటుకోవడం లేదని అన్నారు.

# అమీన్‌పూర్‌లో చిట్టీల పేరుతో రూ.3 కోట్ల టోకరా ఇల్లు
## అమ్ముకుని రాత్రికి రాత్రే గుంటూరు దంపతులు పరార్




**సంగారెడ్డి జిల్లా** అధిక లాభాలు, నమ్మకమే పెట్టుబడి అంటూ చిట్టీల వ్యాపారం నిర్వహించిన ఓ దంపతులు చివరికి సభ్యులకు టోకరా ఇచ్చి పరారైన ఘటన సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో వెలుగుచూసింది. ఈ ఘటనలో సుమారు రూ.3 కోట్ల మేర మోసం జరిగినట్లు బాధి తులు ఆరోపిస్తున్నారు.

వివరాల్లోకి వెళ్తే.. గుంటూరుకు చెందిన శిరీష, సాంబశివరావు దంపతులు చాలాకాలం కిందట హైదరాబాద్‌కు వచ్చి అమీన్‌పూర్‌లోని బీఎస్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. సాయి గణేశ్ టెక్స్‌టైల్స్ పేరిట బట్టల దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. అలాగే చిట్టీల వ్యాపారం కూడా చేస్తున్నారు. . అయితే నెల నెల డబ్బులు సేకరించిన దంపతులు గడువు పూర్తయినా తమకు రావాల్సిన డబ్బులు ఇవ్వలేదు. ఈ క్రమంలోనే స్థానికుల నుంచి చిట్టీల పేరిట రూ.2కోట్ల మేర డబ్బులను సేకరించారు. ఆ తర్వాత అమీన్‌పూర్‌లోని తమ ఇంటిని అమ్మేసి, ఎవరికీ సమాచారం ఇవ్వకుండా రాత్రికి రాత్రే పరారయ్యారు.దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దంపతుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు.మరోవైపు బుద్వేల్‌లోనే ఇదే తరహా ఘటన చోటుచేసుకుంది. బుద్వేల్‌లో నివాసం ఉండే అశోక్ దంపతులు చిట్టీల పేరిట స్థానిక మహిళలు, చిన్న వ్యాపారుల నుంచి భారీ మొత్తం సేకరించారు. అనంతరం తన భార్యతో కలిసి ఇంటికి తాళం వేసి పరారయ్యాడు.

ఈ విషయం తెలిసిన బాధితులు.. అశోక్ ఇంటి ముందు ఆందోళన చేపట్టారు. తాము పైసా పైసా దాచిపెట్టుకున్న డబ్బును తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### అత్యుత్తమ డిజిటల్ సేవల కోసం మీ సేవ కేంద్రాలను
#### మరింత పటిష్ఠం చేయాలి సీఎస్ సంజయ్ జాజు




**హైదరాబాద్ :** రాష్ట్రంలో మీ సేవ కేంద్రాలను మరింత పటిష్ట పరిచి ప్రజలకు అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రపంచ బ్యాంక్ గ్రూప్‌కు చెందిన డిజిటల్--ఆసియా పసిఫిక్ ప్రాంతీయ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్ చందానీ నేతృత్వంలోని ప్రతినిధుల బృందంతో ప్రధాన కార్యదర్శి సమావే శమయ్యారు.ఈ సమావేశంలోడిజిటల్ ఇండియా -- వికసిత్ భారత్--2047 లక్ష్యాల సాధనలో భాగంగా రాష్ట్రంలో మీ సేవ కేంద్రాల ఆధునీకరణ, భారత్ ఫ్యూచర్ సిటీలో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు కోసం మౌలిక సదుపాయాల కల్పన, కృత్రిమ మేధస్సు సైబర్ భద్రత, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ , యువతకు ఐటీ ఆధారిత ఉపాధి అవకాశాల విస్తరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్ రంగంలో అమలు చేస్తున్న సంస్కరణలను ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు అభినందించారు. రాష్ట్రంలో డిజిటల్ సామర్థ్యాల పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల వినియోగం, ప్రజా సేవల నాణ్యత మెరుగుదల, డేటా గవర్నెన్స్ వంటి రంగాల్లో ప్రపంచ బ్యాంక్ అందించగల సాంకేతిక సహకారం, జ్ఞాన భాగస్వామ్యం, అంతర్జాతీయ ఉత్తమ విధానాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్
MANCHITANAM JOURNALIST DAILY
దినపత్రిక

# గంజాయి విక్రేతల వివరాలు నేనిస్తా అరెస్టు చేయండి స్పీకర్ అయ్యన్నపాత్రుడు




**విశాఖపట్నం :** రాష్ట్రంలో గంజాయి నిర్మూలనపై నిర్వహి ంచిన 'సంకల్పం 2.0' కార్యక్రమంలో ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి మూలాలను మట్టుబెట్టడంలో పోలీసులు ఏమాత్రం రాజీ పడకూడదని స్పష్టం చేశారు.విశాఖపట్నం పరిధిలోని ఇంజనీరింగ్ కాలేజీల హాస్టళ్లలో రాత్రి వేళల్లో విద్యార్థులు గంజాయి తాగుతున్నారనే విషయాలు తని ఖీల్లో వెల్లడవుతుండటం పట్ల ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు గంజాయి బారిన పడితే వారి భవిష్యత్తు ఏమవుతుందో, వారి కుటుంబాల పరిస్థితి ఏంటో ఆలోచిం చాలని కోరారు. 'మనందరికీ పిల్లలు ఉన్నా రు.. వారి భవిష్యత్తు రక్షణ కోసం పోలీసులు కఠినంగా వ్యవహరిస్తే ఎవ్వరూ ఏమీ చేయలేరు' అని పేర్కొన్నారు.గంజాయి సరఫ రాదారుల సమాచారం కావాలంటే తానే స్వయంగా ఇస్తానని, దమ్ముంటే వారిని అరెస్టు చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న వారి పేర్లను తానిస్తానని.. వారిని అండమాన్ జైలుకు తరలించి కఠినంగా శిక్షించాలని పోలీసు అధికారులకు తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం గంజాయి నియంత్రణపై కఠిన చర్యలు తక్షణమే చేపట్టాలని పిలుపునిచ్చారు.

## శ్రీకాకుళం కోర్టులో లొంగిపోయిన తమ్మినేని సీతారాం కుమారుడు చిరంజీవి నాగ్



**శ్రీకాకుళం:** చాపరం భూ కబ్జా కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్, వైసీపీ నేత తమ్మినేని సీతారాం కుమారుడు చిరంజీవి నాగ్ ఇవాళ శ్రీకాకుళం కోర్టులో లొంగిపోయారు. విచారణ సందర్భంగా తన ఆరోగ్య పరిస్థితిని కోర్టు దృష్టికి చిరంజీవి నాగ్ తీసుకెళ్లగా.. అనారోగ్య కారణాలను న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుని బెయిల్ మంజూరు చేసింది.
అయితే, కేసు విచారణలో భాగంగా ఈ నెల 10వ తేదీన తప్పనిసరిగా హాజరుకావాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కాగా, చాపరం భూ కబ్జా కేసులో చిరంజీవి నాగ్ ఏ-5 నిందితుడిగా ఉండగా.. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఏ-6, ఆయన భార్య వాణిశ్రీ ఏ-7 నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో విచారణ కొనసాగుతుండగా తాజా పరిణామాలు రాజకీయ వర్గాల్లో మరోసారి చర్చనీయాంశం అయ్యాయి. కోర్టు తదుపరి విచారణలో కేసుకు సంబంధించిన మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

## పల్నాడు అభివృద్ధికి అండగా ఉంటామని ప్రధాని హామీ ఇచ్చారు ఎంపీ కృష్ణదేవరాయలు



**ఢిల్లీ:** పల్నాడు జిల్లా అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక సాధికారతపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వివరి ంచారు. ఢిల్లీలోని ప్రధాని అధికారిక నివాసంలో ఆయనను ఎంపీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా 'క్రెడిట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్' ప్రగతిపై సమగ్ర నివేదికను అందజేశారు. జిల్లాలో ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమాల వివరాలను ప్రధానికి ఎంపీ వివరించారు.పల్నాడు జిల్లాలో 1.03 లక్షల మంది లబ్ధిదారులకు మొత్తం రూ.3,216 కోట్ల మేర రుణాలు పంపిణీ చేసినట్లు మోదీకి కృష్ణదేవరాయలు తెలిపారు. ఇందులో తొలిసారిగా 70 వేల మందికి పైగా లబ్ధిదారులకు రుణ సాయం అందించినట్లు వివరించారు. వ్యవసాయ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ 83,365 మంది రైతులకు రూ.2, 286 కోట్ల మేర రుణాలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు, చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి వర్గాలకు ఆర్థిక అవకాశాలు పెంచేందుకు జిల్లాలో చేపడుతున్న చర్యలను వివరించారు. పల్నాడు జిల్లాలో గ్రామీణ సాధికారత, ఆర్థిక పురోగతి కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలపై ప్రధాని మోదీ అభినందనలు తెలిపినట్లు ఎంపీ తెలిపారు.'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో భాగంగా జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని ప్రధాని హామీ ఇచ్చినట్లు ఎంపీ కృష్ణదేవ రాయలు వెల్లడించారు. జిల్లా ప్రజల ఆర్థికాభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కేంద్ర పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టుపై ఏపీ అసెంబ్లీ బులెటిన్ విడుదల




**కర్నూలు జిల్లా:** ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి అరెస్టు వ్యవహారంపై ఏపీ శాసనసభ కార్యదర్శి జనరల్ కార్యాలయం బులెటిన్ విడుదల చేసింది. శాసనసభ సభ్యులందరికీ సమాచారం అందిస్తూ జారీ చేసిన ఈ బులెటిన్‌లో ఎమ్మెల్యే అరెస్టుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బులెటిన్ ప్రకారం.. ఆగస్టు 2వ తేదీ తెల్లవారుజామున 3 గంటలకు కర్నూలు జిల్లా చిప్పగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో విరూపాక్షిని పోలీసులు అరెస్టు చేశారు.ఎమ్మెల్యేను ఆలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేసినట్లు బులెటిన్‌లో వెల్లడించారు. చిప్పగిరి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 37/2026 కేసులో అరెస్టు అయినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అలాగే చిప్పగిరి పోలీస్ స్టేషన్‌లోనే నమోదైన మరో క్రైమ్ నంబర్ 38/2026 కేసులోనూ ఎమ్మెల్యే ఏ-1గా ఉన్నట్లు అసెంబ్లీ బులెటిన్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో బీఎన్ఎస్ సెక్షన్లతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కూడా కేసులు నమోదు చేసినట్లు ఎమ్మెల్యేలకు సమాచారం ఇచ్చారు. శాసనసభ్యుడి అరెస్టు జరిగిన నేపథ్యంలో సభా నిబంధనల ప్రకారం సభ్యులందరికీ వివరాలు తెలియజేస్తూ అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఈ బులెటిన్ జారీ చేశారు.కాగా, శనివారం నాడు చిప్పగిరి మండలం నేమకల్లు, సంగాల గ్రామాలకు చెందిన టీడీపీ కార్యకర్తలపై వందలాది మంది అనుచరులతో ఎమ్మెల్యే విరూపాక్షి దాడి చేశారు. పలువురు టీడీపీ కార్యకర్తల ఇళ్లపైకి వెళ్లి ఆడ, మగ అనే తేడా లేకుండా తీవ్రంగా గాయపరిచారు. దీంతో బాధితుల ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే విరూపాక్షి సహా 34 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిలో 16 మందిని అరెస్టు చేయగా.. ఆలూరు కోర్టు రిమాండ్ విధించింది.

## మంత్రి సుభాశ్ చొరవ ఆ వ్యాధితో బాధపడుతున్న బాలుడికి శస్త్రచికిత్స



**అమరావతి:** ఫ్యాన్‌కోనీ అనీమియాతో బాధపడుతున్న బాలుడికి అండగా ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాశ్ నిలిచారు. రూ.20 లక్షల బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు ఏర్పాట్లు పూర్తి చేశారు. హైదరాబాద్ బసవతారకం ఆస్పత్రిలో చరణ్ తేజ పవన్‌కు శస్త్రచికిత్స నిర్వహించనున్నారు. బోన్ మ్యారో దాత నుంచి సేకరణ ప్రక్రియ విజయవంతమైంది. పేద కుటుంబానికి సహాయం అందిం చేందుకు మంత్రి ప్రత్యేక చొరవ తీసు కున్నారు.దాతలు, సేవా సంస్థల సహకారంతో చికిత్సకు నిధులను మంత్రి సుభాశ్ సమీకరించారు. సహారా హెల్త్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ నుంచి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ చికిత్సలో భాగమైన వైద్యులు, ఆస్పత్రి యాజమాన్యానికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ కావాలని ఆకాంక్షించారు.

## అభివృద్ధి కార్యక్రమాలు జగన్‌కు నచ్చవు ఎంపీ కలిశెట్టి



**ఢిల్లీ:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపైతెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుంటే జగన్‌కు నచ్చవని విమర్శించారు. ప్రజల్లో జగన్‌పై చర్చ జరుగుతుందని తెలిపారు. ఢిల్లీ వేదికగా మీడియాతో ఎంపీ కలిశెట్టి మాట్లాడారు. జగన్ తన మీడియాలో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను తాను సాధించానని చెప్పుకుంటున్నారని అన్నారు. ఈ విమానాశ్రయం ప్రారంభానికి కొన్ని గంటల ముందే ఉత్తరాంధ్ర పర్యటన చేపట్టి జగన్ సమస్యలు సృష్టించే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. జగన్ ఉత్తరాంధ్ర పర్యటన చేసి సాధించింది ఏమిటి.? అని ప్రశ్నించారు.

**గడువు ముందే భోగాపురం విమానాశ్రయం పూర్తి చేశాం..**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ భోగాపురం పర్యటనను సైతం జగన్ రెడ్డి డిస్టర్బ్ చేశారని ఎంపీ కలిశెట్టి ఆగ్రహించారు. భోగాపురం ఇంటర్నేషనల్ విమానాశ్రయం ప్రధానమంత్రి చేతుల మీదుగా ఆగస్టు ఒకటో తేదీన ప్రారంభించారని ప్రస్తావించారు. ఉత్తరాంధ్ర ప్రజల తరఫున ప్రధానికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ ఎయిర్‌పోర్ట్‌ను మూడు లక్షల మంది ప్రజల సమక్షంలో జాతికి అంకితం చేశారని చెప్పుకొచ్చారు. గడువు ముందే భోగాపురం విమానాశ్రయం పూర్తి చేశామని తెలిపారు.

**ఉత్తరాంధ్రకు గేమ్ చేంజర్‌గా భోగాపురం ఎయిర్‌పోర్ట్**

ఉత్తరాంధ్రకు గేమ్ చేంజర్‌గా భోగాపురం ఎయిర్‌పోర్ట్ మారబోతుందని ఎంపీ కలిశెట్టి వివరించారు. సీఎం చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలను బాధ్యతగా పూర్తి చేస్తున్నారని వెల్లడించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చంద్రబాబు నాయకత్వంలో పరుగులు పెడుతుందని చెప్పుకొచ్చారు. ఈ ఎయిర్‌పోర్ట్ ప్రారంభంతో ఉపాధి కోసం ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేవారి వలసలు ఆగిపోయాయని తెలిపారు. భోగాపురం విమానాశ్రయం పూర్తి చేయడంలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించిందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు.

# నేతన్న సేవలో పథకం అర్హులకు మంత్రి సవిత కీలక సూచన



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ఆ శాఖ అధికారులతో ఇవాళ మధ్యాహ్నం సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. 'నేతన్న సేవలో' పథకం అమలు, కార్యాచరణపై అధికారులతో చర్చించి వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులకు మంత్రి సవిత కీలక సూచనలు చేశారు. 'నేతన్న సేవలో' పథకానికి అర్హులు ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గడువులోపు చేనేత కార్మికులందరూ దరఖాస్తులు చేసుకుని ప్రభుత్వం ఇచ్చే సాయాన్ని అందుకోవాలని మంత్రి సవిత విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ నెల 7న గుంటూరు జిల్లా చీరాలలో సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని ప్రారంభిం చనున్నట్లు ఆమె పేర్కొన్నారు. దీని ద్వారా ఏటా రూ.25 వేల ఆర్థికసాయాన్ని చేనేత కార్మికులకు అందించనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా 'నేతన్న సేవలో' పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయబోతోందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల గౌరవప్రదమైన జీవనమే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఈ సందర్భంగా సవిత చెప్పుకొచ్చారు.మరోవైపు, ఈ పథకం అమలులో ఆరోపణలు, విమర్శలకు తావు లేకుండా పని చేయాలని అధికారులకు మంత్రి సవిత సూచి ంచారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

## కూచిపూడి నాట్య వేదికపై లేక్ ట్రావిస్ విద్యార్థిని విభా యాదవల్లి మెరుపులు

**హైదరాబాద్:** భారతీయ సనాతన శాస్త్రీయ నృత్య రూపమైన కూచిపూడిని అమెరికా గడ్డపై ప్రచారం చేస్తూ, తెలుగు కీర్తిని ఇనుమడింపజేస్తున్నారు యువ నర్తకి విభా యాదవల్లి. టెక్సాస్ లోని లేక్ ట్రావిస్ హైస్కూల్ లో జూనియర్ విద్యార్థినిగా చదువుతున్న విభా, కేవలం 16 సంవత్సరాల చిన్న వయసులోనే నాట్య రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. విభా నాట్య ప్రయాణం కాలిఫోర్నియాలో లక్ష్మీ భవానీ కొండూరు వద్ద ప్రారంభమైంది. అక్కడ కూచిపూడికి బలమైన పునాది వేసుకున్న విభా 2021లో టెక్సాస్‌కు తమ మకాం మార్చాక ప్రముఖ నాట్యాచార్యులు రాజీ రాయప్రోలు, పసుమర్తి వెంకటేశ్వర శర్మల ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్నారు.

తల్లి దండ్రులు జోత్స్న, శ్రీరాం యాదవెల్లి ప్రోత్సాహంతో ,గురువుల అండదండలతో ఆమె నృత్యంలో అభినయం, భంగిమలు, లయ బద్ధత సాంప్రదాయ సౌందర్యం మరింత పరిపూర్ణమయ్యాయి.

## జగన్ సిగ్గులేకుండా విరూపాక్షిని సమర్థిస్తున్నారు మంత్రి ధ్వజం



**అమరావతి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే విరూపాక్షి చేసిన ఘోరాన్ని ఖండి ంచకపోగా... జగన్ సిగ్గులేకుండా సమర్థిస్తు న్నారని ధ్వజమెత్తారు. దళిత, బీసీ వర్గాలకు చెందిన మహిళ దుస్తులు చింపి, దుశ్శాసనుడిలా వైసీపీ ఎమ్మెల్యే ప్రవర్తించారని దుయ్యబట్టారు. అమరావతి వేదికగా మీడియాతో కొలుసు పార్థసారథి మాట్లాడారు. గొడ్డలి పార్టీ అరాచకాలను గమనిస్తున్న ప్రజలు ఆ పార్టీని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని నిర్ణయి ంచుకున్నారని పేర్కొన్నారు.

**గొడ్డలి పార్టీ యువత జీవితాలను నాశనం చేస్తోంది..**

సీఎం చంద్రబాబు యువత భవిష్యత్తు కోసం శ్రమిస్తుంటే గొడ్డలి పార్టీ వారి జీవితాలను నాశనం చేస్తోందని కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. ప్రజాసేవ కాదని.. అరాచకాలు, నేరాలు చేయడమే గొడ్డలి పార్టీలో కొనసాగడానికి ముఖ్య అర్హత అని ఎద్దేవా చేశారు. ఎంత పెద్ద అరాచకాలు సృష్టిస్తే... జగన్ రెడ్డి దగ్గర అంత ప్రాధాన్యం లభిస్తుందని విమర్శి ంచారు. నేరాలు చేసి దొరికిపోయాక 'రాజకీయ కక్ష సాధింపు' అంటూ సింపతీ డ్రామాలు ఆడటం వీరికి అలవాటేనని సెటైర్లు గుప్పించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ ఒక్క అరాచక శక్తిని వదలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. 45 ఏళ్లు దాటిన పేదవాడికి బతికే అర్హత లేదన్నట్లుగా జగన్ మాట్లాడారని ఆగ్రహించారు. శ్రీకాకుళంలో మహిళా పోలీసు మీద దుశ్శాసనుడి పర్వం కొనసాగించారని ధ్వజమెత్తారు.

# ముఖానికి ముసుగు ధరించిన వ్యక్తి టీచర్‌ను ఈడ్చుకెళ్లి కత్తితో పొడిచి హత్య



**చండీగఢ్:** ముఖానికి ముసుగు ధరించిన వ్యక్తి ఒక స్కూల్ వద్దకు చేరుకున్నాడు. ఒక టీచర్ గురించి అడిగాడు. ఆమె బయటకు రాగానే కత్తితో దాడి చేస్తూ ఈడ్చుకెళ్లాడు. మెడపై పలుమార్లు కత్తితో పొడిచి హత్య చేశాడు. సీసీటీవీలో రికార్డైన ఈ షాకింగ్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. హర్యానాలోని ఫరీదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూలై 29న ఉదయం 9.30 గంటల సమయంలో ముఖానికి మాస్క్ ధరించిన వ్యక్తి సిక్రోనా ప్రాంతంలోని ప్రైవేట్ స్కూల్ గేట్ వద్దకు చేరుకున్నాడు. ఆ స్కూల్‌లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సంధ్యను కలవాలని చెప్పాడు. ఆమె వచ్చే వరకు అక్కడ వేచి ఉన్నాడు.కాగా, టీచర్ సంధ్య బయటకు రాగానే ఆ వ్యక్తి ఆమెను పక్కకు ఈడ్చుకెళ్లాడు. వెంట తెచ్చిన కత్తితో విచక్షణా రహితంగా దాడి చేశాడు. ఆమె అరుపులు విన్న స్కూల్ నిర్వాహకుడు పరుగున బయటకు వచ్చాడు. ఆ వ్యక్తిని అడ్డుకునేందుకు ప్రయత్నించాడు. అయితే కత్తితో అతడు బెదిరించడంతో లోపలకు వెళ్లిపోయాడు. ఆ తర్వాత ఆ వ్యక్తి నేలపై పడిన టీచర్ సంధ్య మెడపై పలుసార్లు కత్తితో పొడిచాడు.

అనంతరం నంబర్ ప్లేట్ లేని బైక్‌పై అక్కడి నుంచి పారిపోయాడు. మరోవైపు కత్తిపోటు గాయాల తో అచేతనంగా పడి ఉన్న టీచర్ సంధ్యను అల్ ఫలాహ్ ఆసుపత్రికి తరలించారు. అయి తే అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆ ఉపాధ్యాయురాలిపై దాడి చేసిన వ్యక్తి అమిత్ అని స్థానికులు ఆరోపించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టా రు. నిందితుడైన పూర్వ విద్యార్థి అమిత్‌ను ఆ తర్వాత పోలీసులు అరెస్ట్ చేశారు.

ఆ టీచర్‌ను అతడు వేధిస్తున్నట్లు పోలీస్ అధికారి ఆరోపించారు. అయితే ఆ స్కూల్ ప్రాం గణంలోని సీసీటీవీలో రికార్డైన ఈ షాకింగ్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## గుజరాత్ ఉప ఎన్నికలో బీజేపీ విజయం

### మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి విక్టరీ




**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఉప ఎన్నికలో గుజరాత్‌లోని మంజల్‌పుర్ నియోజకవర్గాన్ని బీజేపీ కైవసం చేసుకున్నది. వడోదర జిల్లాలో ఉన్న ఆ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి సతీశ్ పటేల్ విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి బికాబాయి రాబరిపై సుమారు 30 వేల ఓట్ల తేడాతో గెలుపొందారు. ఎన్నికల సంఘం డేటా ప్రకారం.. సతీశ్ పటేల్‌కు 55481 ఓట్లు పోలయ్యాయి. ఇక రాబరికి 24,851 ఓట్లు పడ్డాయి. 20 రౌండ్ల కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు పటేల్‌కు 30,630 ఓట్ల మెజారిటీ దక్కింది. జూలై 30వ తేదీన ఉప ఎన్నిక జరిగింది. సీనియర్ బీజేపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి యోగేశ్ పటేల్ జూన్ 2వ తేదీన మృతిచెందడంతో ఆ సీటుకు ఉప ఎన్నిక నిర్వహించారు. మంజల్‌పుర్ ఎన్నికలో కేవలం రెండు పార్టీలు మాత్రం ముఖాముఖిగా పోటీపడ్డాయి. కాంగ్రెస్, బీజేపీ మాత్రమే పోటీలో నిలిచాయి. ఈ సీటు గెలుపుతో గుజరాత్ అసెంబ్లీలో బీజేపీ సంఖ్య 162కు పెరిగింది. ఆ రాష్ట్రంలో మొత్తం 182 స్థానాలు ఉన్నాయి. కాంగ్రెస్‌కు 12, ఆమ్ ఆద్మీకి 5 సీట్లు ఉన్నాయి.

ఇక మధ్యప్రదేశ్‌లోని దాతియా నియోజకవర్గం కోసం జరిగిన ఉప ఎన్నిక హోరాహోరీగా సాగింది. ఆ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఘన్‌శ్యామ్ సింగ్ విజయం సాధించారు. ఆయనకు 66757 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థి ఆశుతోష్ తివారిపై ఘన్‌శ్యామ్ గెలిచారు. సుమారు 6016 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించినట్లు ఎన్నికల సంఘం డేటా ద్వారా తెలుస్తోంది. ఆజాద్ సమాజ్‌పార్టీకి చెందిన దామోదర్ యాదవ్‌కు సుమారు 22 వేల ఓట్లు పోలయ్యాయి.

## కర్ణాటకలో మంత్రివర్గ విస్తరణ

### మాజీ సీఎం సిద్ధరామయ్య గైర్హాజరు



**బెంగళూరు:** కర్ణాటక సీఎం డీకే శివకుమార్ తన మంత్రివర్గాన్ని విస్తరించారు. సోమవారం లోక్‌భవన్‌లో గవర్నర్ గెహ్లాట్ 20 మంది కొత్త మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అయితే మాజీ సీఎం సిద్ధరామయ్య ఈ కార్యక్రమానికి గైర్హాజరయ్యారు. ప్రముఖ కురుబ నాయకురాలు గాయత్రి శాంతే గౌడను చివరి నిమిషంలో మంత్రివర్గం నుంచి తొలగించడం పట్ల ఆయన అసంతృప్తితో ఉన్నారుకాగా, మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కర్ణాటక కాంగ్రెస్‌లో రాజకీయ ఉద్రిక్తతలు పెరిగాయి. మంత్రి పదవులు దక్కకపోవడంపై పలువురు ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాజీనామాలు, రహస్య సమావేశాలతో మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ పార్టీలో అసహనం పెరిగింది. ఈ తరుణంలో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సిద్ధరామయ్య గైర్హాజరు కావడం మరింత చర్చనీయాంశమైంది. మరోవైపు కేబినెట్‌లో చోటు దక్కకపోవడంతో ఇండి ఎమ్మెల్యే యశ్వంతరాయగౌడ వి. పాటిల్ సోమవారం తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. విధాన సౌధలో డిప్యూటీ స్పీకర్ రుద్రప్ప లమానికి తన రాజీనామా లేఖను సమర్పించారు. పార్టీ నాయకత్వం తన పట్ల అన్యాయంగా వ్యవహరించిందని ఆరోపిం చారు. ఆయన మద్దతుదారులు నినాదాలు చేస్తూ నిరసనలు చేపట్టారు

## కర్ణాటక కాంగ్రెస్‌లో క్యాబినెట్ విస్తరణ కలకలం

### పలువురు ఎమ్మెల్యేల రాజీనామా



**: కర్ణాటక:** కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో తీవ్ర అసంతృప్తి బయటపడింది. ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నేతృత్వంలో మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైన వేళ పార్టీలో అసంతృప్త జ్వాలలు వెల్లువెత్తాయి. క్యాబినెట్‌లో చోటు దక్కకపోవడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్న ఇండి నియోజకవర్గ ఎమ్మెల్యే యశవంతరాయగౌడ వి పాటిల్ తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన తన రాజీనామా లేఖను డిప్యూటీ స్పీకర్ రుద్రప్ప లమాణికి అందజేశారు. అదేవిధంగా బేలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బేలూరు గోపాలకృష్ణ సైతం తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి కాంగ్రెస్ అధిష్ఠానానికి షాకిచ్చారు. తమతోపాటు మరో 10 మంది ఎమ్మెల్యేలు కూడా రాజీనామాకు సిద్ధంగా ఉన్నారని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి డీకే శివకుమార్ క్యాబినెట్‌లోకి కొత్తగా 20 మంది మంత్రులను చేర్చుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అయితే వరుస రాజీనామాలు, ఎమ్మెల్యేల అసంతృప్తితో రాజధాని బెంగళూరులో తీవ్ర కలకలం రేగింది. ఈ పరిణామాల నేపథ్యంలో కొత్త మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉన్నట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

## బంకీపూర్‌లో బీజేపీని మట్టికరిపించిన ప్రశాంత్ కిషోర్

### జన్ సూరాజ్‌కు తొలి ఎన్నికల విజయం




**పాట్నా:** బీహార్‌లో కీలకమైన బంకీపూర్ అసెంబ్లీ ఉప ఎన్నికలో జన్ సురాజ్ పార్టీ (జేఎస్పీ) వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ ఘన విజయం సాధించారు. కంచుకోటలో బీజేపీని మట్టికరిపించారు. తొలిసారి ఎన్నికల్లో గెలిచి చరిత్ర సృష్టించారు. అలాగే ఆయన పార్టీకి తొలి ఎన్నికల విజయాన్ని సొంతం చేశారు. (గ్రాఫుంఫ్లుబ్ ఖఊంప్రశీ) సోమవారం జరిగిన కౌంటింగ్‌లో ప్రశాంత్ కిషోర్ 63,203 ఓట్లు సాధించారు. 44,250 ఓట్లు పొందిన బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్ సిన్హాను 18,953 ఓట్ల తేడాతో ఓడించారు. ఆర్జేడీ అభ్యర్థి రేఖా గుప్తా 14,085 ఓట్లతో మూడవ స్థానంలో నిలిచారు.కాగా, తొలి ఎన్నికల పోటీలో గెలిచిన తర్వాత ప్రశాంత్ కిషోర్ మీడియాతో మాట్లాడారు. బంకీపూర్ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన తక్షణ ప్రాధాన్యత అని తెలిపారు. 'ఈ విజయం తర్వాత మా మొదటి ప్రాధాన్యత బంకీపూర్ ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని, మాకు అందించిన ఆశీర్వాదాలను గౌరవించడం. బంకీపూర్ అభివృద్ధికి సాధ్యమైనంత కృషి చేస్తాం. రాబోయే రెండు మూడు నెలల్లోనే ఆ మార్పులు మీకు కనిపిస్తాయి' అని అన్నారు.మరోవైపు అతిగా ఆశలు పెట్టుకోవద్దని బంకీపూర్ నియోజకవర్గం ప్రజలకు ప్రశాంత్ కిషోర్ సూచించారు. ఎమ్మెల్యేగా తన ఎన్నిక బంకీపూర్‌ను 'రాత్రికి రాత్రే బెంగళూరుగా' మార్చదని అన్నారు. అయితే రాబోయే కొద్ది నెలల్లోనే స్పష్టమైన అభివృద్ధి పనులు చేపడతామని స్థానికులకు హామీ ఇచ్చారు.కాగా, ఈ తీర్పు బీజేపీ నాయకత్వానికి ఒక రాజకీయ సందేశాన్ని ఇచ్చిందని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. 'బీహార్ ముఖ్యమంత్రిగా ఒక మంచి వ్యక్తిని నియమించాలని బాంకీపూర్ ప్రజలు బీజేపీ నాయకత్వానికి స్పష్టమైన సందేశాన్ని పంపారు. ఎంపికయ్యే వ్యక్తి సమర్థుడై, నిజాయితీపరుడై ఉండాలి. అసలు ముఖ్యమైన విషయం బీహార్ అభివృద్ధి' అని ఆయన అన్నారు.

## 2.5 ఏళ్ల తర్వాత కనిపించిన

### ఆంగ్ సాన్ సూకీ



**నైపితా:** ఆంగ్ సాన్ సూక్షేమంగా, ఆరోగ్యంగా ఉన్నారు. సుమారు 2.5 ఏళ్ల తర్వాత ఆమె తొలిసారి బయటి ప్రపంచానికి కనిపించారు. రెడ్‌క్రాస్‌కు చెందిన అంతర్జాతీయ కమిటీ సభ్యుడితో ఆమెతో భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఆ ఫోటోలను మయన్మార్ మిలిటరీ అధికారులు రిలీజ్ చేశారు. బర్మా నేత ఆంగ్ సాన్ సూకీ .. ఆర్మీ నిర్బంధంలో ఉన్న విషయం తెలిసిందే. ఆంగ్ సూకీ ఆచూకీ లేదని రెండున్నర ఏళ్ల క్రితం ఆమె కుమారుడు ప్రభుత్వానికి లేఖ రాసిన విషయం తెలిసిందే. మిలిటరీ సర్కారు రిలీజ్ చేసిన ఫోటోల్లో సూకీ ఆరోగ్యంగా ఉన్నట్లు కనిపించారు. 2021లో ఆంగ్ సాన్ సూకీ ప్రభుత్వాన్ని కూల్చి.. ఆర్మీ ఆధీనంలోకి తీసుకున్న తర్వాత ఆమెను నిర్బంధించిన విషయం తెలిసిందే. వేర్వేరు కేసుల్లో ఆమెకు 33 ఏళ్ల జైలుశిక్ష విధించారు. అయితే ఆమెపై శిక్షను తగ్గించి, గృహ నిర్బంధానికి తరలించారు. సూకీ ప్రాణాలతో ఉన్నట్లు పలుసార్లు ఆర్మీ హామీ ఇచ్చింది. కానీ గతంలో ఎటువంటి ఆధారాలు చూపలేదు. అయితే సుమారు రెండున్నర ఏళ్ల తర్వాత ఆమె ఫోటోలు రిలీజ్ కావడం గమనార్హం. ఆమె కుమారుడు కిమ్ ఆరిస్ గత కొన్ని నెలలుగా అంతర్జాతీయంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 81 ఏళ్ల సూకీ సజీవంగా ఉన్నట్లు ఆధారాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

## 'రష్యన్ అమెజాన్' వేర్‌హౌజ్‌పై


### ఉక్రెయిన్ డ్రోన్ దాడి



**మాస్కో:** రష్యాపై భీకర స్థాయిలో డ్రోన్లతో అటాక్ చేసింది ఉక్రెయిన్. శనివారం రష్యా చేసిన దాడికి ప్రతీకారంగా ఉక్రెయిన్ విరుచుకుపడింది. అయితే వ్లాదిమిర్ ప్రాంతంలో ఉన్న వేర్‌హౌజ్ ను టార్గెట్ చేసింది. రష్యాన్‌లో ఆన్‌లైన్ రిటేలర్‌గా ఉన్న వైల్డ్‌బెర్రీస్ వేంహౌజ్‌పై దాడి చేసింది. దీన్ని రష్యా అమెజాన్‌గా కీర్తిస్తుంటారు. మాస్కోకు సుమా రు 180 కిలోమీటర్ల దూరంలో ఉన్న వ్లాదిమిర్ ప్రాంతంలో ఉన్న వేర్‌హౌజ్‌ను డ్రోన్‌తో అటాక్ చేసినట్లు వీడియోలు రిలీజ్ అయ్యాయి. వైల్డ్ బెర్రీస్ వేర్‌హౌజ్.. రష్యాలో కీలకమైన లాజిస్టిక్ హబ్. అయితే ఆ కేంద్రాలను ఉక్రెయిన్ టార్గెట్ చేస్తున్నది. రష్యా మిలిటరీకి డ్రోన్ కాంపోనెంట్లు, నావి గేషన్ ఎక్విప్మెంట్, ఇతర సామాగ్రిని ఈ వేర్‌హౌజ్‌ల నుంచి సరఫరా చేస్తుంటారు. వైల్డ్‌బెర్రీస్ సైట్లపై ఇటీవల ఉక్రెయిన్ వరు సగా దాడి చేస్తున్న విషయం తెలిసిందే. శని వారం రష్యా బాలిస్టిక్ క్షిపణులతో కీవ్‌పై దాడి చేసింది. ఆ ఘటనలో 9 మంది మృతి చెందగా, డజన్ల సంఖ్యలో గాయపడ్డారు. ఉక్రెయిన్‌లోని పలు నగరాల్లో విద్యుత్తు సర ఫరా నిలిచిపోయింది.

## ప్రపంచవ్యాప్తంగా 140 కోట్ల

### మందిపై నిఘా వేసిన చైనా



**చైనా:** ప్రపంచవ్యాప్తంగా 140 కోట్లకుపైగా ప్రజలపై నిఘా పెట్టినట్లు అమెరికా కు చెందిన ఓ పత్రిక సంచలన కథనాన్ని వెలువరించింది. ఆ దేశ నిఘాలోని వారిలో సొంత పౌరులు సహా సందర్శనకు వచ్చిన విదేశీయులు కూడా ఉన్నట్లు తెలిపింది.


అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. చైనా తన సొంత ప్రజలపై ఎలా నిఘా పెడుతుందో తెలుసుకోవడానికి జనవరిలో మార్క్ హోఫర్ అనే సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు ఇంటర్నెట్‌లో వెతుకుతుండగా.. 'డైనమిక్ కంట్రోల్ ప్లాట్‌ఫామ్ ఫర్ ఓవర్సీస్ పర్సనల్' అనే వెబ్‌సైట్‌లో తన పేరు, ఫొటో, పాస్‌పోర్ట్ సంఖ్య, గతంలో చైనా పర్యటన సమయంలో ఉపయోగించిన మొబైల్ నంబర్ సహా అన్ని వివరాలు కనిపించడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు.

ఆ వెబ్‌సైట్‌లో ముఖ్యంగా చైనాలోని జాంగ్‌జియాకోవ్ నగరానికి వెళ్లిన విదేశీయుల వివరాలు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. వారిలో భారత్, తైవాన్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, బ్రిటన్, అమెరికా, ఈజిప్ట్, ఇరాన్, ఇజ్రాయెల్, మొరాకో, పాకిస్థాన్, సూడాన్ ప్రజలు ఉన్నట్లు తెలుస్తోంది. జాంగ్‌జియాకోవ్ హెబే నార్త్ యూనివర్సిటీలో చేరిన విదేశీ విద్యార్థుల సమాచారం కూడా ఇందులో ఉంది. అయితే వారిలో భారత్, పాక్‌కు చెందిన వారే అధికం కావడం గమనార్హం.

# పులిపిర్లను తగ్గించే ఇంటి చిట్కాలు

## ఇలా చేస్తే సమస్య తగ్గుతుంది

చర్మంపై కనిపించే చిన్న గుండ్రని లేదా అండాకార పెరుగుదలలను పులిపిర్లు (వార్ట్స్) అంటారు. ఇది వైరల్ ఇన్‌ఫెక్షన్ కారణంగా ఏర్పడే సాధారణ చర్మ సమస్య. సాధారణంగా నొప్పి ఉండకపోయినా, కొన్ని సందర్భాల్లో అసౌకర్యం లేదా నొప్పిని కలిగిస్తాయి. చేతులు, కాళ్లు, జననేంద్రియాలపై కూడా ఇవి కనిపించే అవకాశం ఉంటుంది. వైద్యులు అవసరాన్ని బట్టి శస్త్రచికిత్స లేదా క్రయోథెరపీ వంటి చికిత్సలను సూచిస్తారు. అయితే ప్రారంభ దశలో కొన్ని సహజ పదార్థాలను ఉపయోగించడం వల్ల కొంతమందికి ఉపశమనం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అలోవెరా (కలబంద) జెల్‌ను నేరుగా పులిపిర్లపై రాయడం వల్ల ప్రయోజనం కలుగుతుందని పేర్కొంటున్నారు. కలబందలో ఉండే మాలిక్ యాసిడ్ చర్మాన్ని పునరుద్ధరించడంలో, వార్ట్‌లను క్రమంగా తగ్గించడంలో సహాయపడుతుంది.



**బేకింగ్ పౌడర్, యాపిల్ సైడర్ వెనిగర్..**

బేకింగ్ పౌడర్‌ను ఆముదం నూనెతో కలిపి పేస్ట్‌లా తయారు చేసి రాత్రి సమయంలో వార్ట్‌లపై రాసి, బ్యాండేజ్‌తో కప్పాలి. ఇలా ప్రతిరోజూ చేయడం వల్ల వార్ట్ లు క్రమంగా తగ్గే అవకాశం ఉంటుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌లో ఉండే అసిటిక్ యాసిడ్ వార్ట్ ల కణజాలాన్ని క్రమంగా దెబ్బతీయడంలో సహాయపడుతుంది. కాటన్‌ను వెనిగర్‌లో ముంచి వార్ట్‌లపై ఉంచి, అతికే బ్యాండేజ్‌తో రాత్రంతా అలాగే ఉంచాలి. అరటి తొక్కలో ఉండే ఎంజైమ్‌లు చర్మాన్ని పునరుత్తేజపరచడంలో సహాయపడతాయి. అలాగే ఇందులో యాంటీ మైక్రోబియల్ గుణాలు కూడా ఉంటాయి. ప్రతిరోజూ కొన్ని నిమిషాల పాటు అరటి తొక్క లోపలి భాగంతో వార్ట్‌లపై నెమ్మదిగా రుద్దడం వల్ల ప్రయోజనం కలుగుతుంది. వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ అనే పదార్థం శక్తివంతమైన యాంటీ మైక్రోబియల్ గుణాలను కలిగి ఉంటుంది. ఇది బ్యాక్టీరియా, శిలీంధ్రాలు, వైరస్‌లపై ప్రభావం చూపుతుంది. కొన్ని వెల్లుల్లి రెబ్బలను దంచి వార్ట్‌లపై రాయడం వల్ల వైరల్ ఇన్‌ఫెక్షన్ తగ్గడంలో సహాయపడతాయి. వెల్లుల్లిని ఆహారంలో భాగంగా తీసుకోవడం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**పసుపు, లవంగ నూనె..**

పసుపును కొద్దిగా నీటితో కలిపి పేస్ట్‌లా చేసి వార్ట్‌లపై రాసి సుమారు అరగంట తర్వాత కడిగేయాలి. పసుపులో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు ఇన్‌ఫెక్షన్‌ను తగ్గించడంలో, వార్ట్‌లను తొలగించడంలో సహాయపడ తాయి. పసుపు వల్ల చర్మంపై ఏర్పడే పసుపు రంగును నిమ్మకాయ ముక్కతో నెమ్మదిగా రుద్ది తొలగించవచ్చు.

లవంగ నూనెను వాం్ట్‌లపై రాసి బ్యాండ్ ఎయిడ్‌తో కప్పాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల వార్ట్ లు తగ్గే అవకాశం ఉంటుంది. లవంగ నూనెలో ఉండే యూజెనిన్ అనే సమ్మేళనం యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉండి వైరస్ వ్యాప్తిని నిరోధించడంలో సహాయపడుతుంది. అయితే వార్ట్స్ పరిమాణం పెరగడం, నొప్పి, రక్తస్రావం లేదా జననేంద్రియాలపై కనిపించడం వంటి పరిస్థితుల్లో ఇంటి చిట్కాలపై మాత్రమే ఆధారపడకుండా చర్మవ్యాధి నిపుణులను సంప్రదించడం అవసరం.

# వర్షాకాలంలో వచ్చే సాధారణ దగ్గు జలుబు సమస్యలకు సహజసిద్ధమైన ఇంటి చిట్కాలు ఇలా చేస్తే చాలు

వర్షాకాలం ప్రారంభమైన వెంటనే జలుబు, దగ్గు, ఫ్లూ వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా కనిపిస్తాయి. ఉష్ణోగ్రత ఒక్కసారిగా తగ్గిపోవడం వల్ల వైరస్‌లు వేగంగా వ్యాపించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఈ ఇన్‌ఫెక్షన్ల బారిన సులభంగా పడతారు. ఫ్లూ వల్ల ప్రతి ఏడాది ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు నివేదికలు తెలియజేస్తున్నాయి. అయితే కొన్ని సహజ ఆహార పదార్థాలు జలుబు, దగ్గు లక్షణాలను తగ్గించడంలో కొంతవరకు సహాయపడతాయని నిపుణులు పేర్కొంటున్నారు. వెల్లుల్లిలో యాంటీ వైరల్, యాంటీ బయోటిక్, యాంటీ సెప్టిక్ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల జలుబు, ఫ్లూ సమయంలో ఇది సహజ ఔషధంలా పనిచేస్తుందని చెబుతున్నారు. పచ్చి వెల్లుల్లిని చిన్న ముక్కలుగా తరిగి ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుంటే ముక్కు దిబ్బడ తగ్గడంతోపాటు కఫం బయటకు రావడంలో కూడా సహాయపడుతుంది



**ఉల్లిపాయ, కొబ్బరినూనె..**

ఉల్లిపాయలో శక్తివంతమైన సహజ సమ్మేళనాలు ఉంటాయి. ముఖ్యంగా పచ్చి ఉల్లిపాయను తీసుకోవడం వల్ల జలుబుతో వచ్చే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది శ్వాసనాళాలు తెరుచుకునేలా చేసి ఊపిరితిత్తుల్లోని దిబ్బడను తగ్గించడంలో తోడ్పడుతుంది. ఉల్లిలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి తీవ్రమైన దగ్గు, జలుబు లక్షణాలను తగ్గించడంలో ఉపయోగపడతాయి. ముఖ్యంగా టీలో ఉల్లిరసం వేసుకుని తాగడం వల్ల గొంతుకు ఉపశమనం కలిగి జలుబు సమయంలో సౌకర్యంగా అనిపిస్తుంది. కొబ్బరి నూనె కూడా రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షించడంలో కొంత మేర తోడ్పడతాయి. రోజువారీ ఆహారంలో కొద్దిపాటి మోతాదులో దీనిని ఉపయోగించవచ్చు.

**తేనె..**

తీవ్రమైన దగ్గు ఉన్నప్పుడు తేనె తీసుకోవడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. ఒక టీస్పూన్ ఉల్లి రసంలో ఒక టీస్పూన్ తేనె కలిపి తీసుకుంటే గొంతు మంట, దగ్గు నుంచి మరింత ఉపశమనం పొందే అవకాశం ఉంటుంది. అయితే జలుబు, దగ్గు లక్షణాలు ఎక్కువ రోజుల పాటు కొనసాగినా, అధిక జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా ఇతర తీవ్రమైన లక్షణాలు కనిపించినా ను సంప్రదించడం మంచిది.

# కిడ్నీ స్టోన్లు అసలు ఎందుకు ఏర్పడుతాయి

## వీటిని తొలగించాలంటే ఏం చేయాలి



మూత్రపిండాల్లో రాళ్లు (కిడ్నీ స్టోన్స్) ఏర్పడటం ప్రస్తుతం చాలా మందిలో కనిపిస్తున్న సాధారణ ఆరోగ్య సమస్య. ఇవి బయటకు వచ్చే సమయంలో తీవ్రమైన నొప్పిని కలిగించినప్పటికీ, సరైన సమయంలో గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే శాశ్వత నష్టం కలిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో వైద్య చికిత్స అవసరమైనప్పటికీ, చిన్న పరిమాణంలో ఉన్న రాళ్లు బయటకు వెళ్లేందుకు కొన్ని ఇంటి చిట్కాలు కూడా ఉపయుక్తంగా ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. మూత్రపిండాల్లో ఖనిజాలు, లవణాలు పేరుకుపోవడం వల్ల గట్టి స్ఫటికాల రూపంలో రాళ్లు ఏర్పడతాయి. మూత్రంలో స్ఫటికాలు ఒకదానితో ఒకటి అతుక్కుపోకుండా నిరోధించే పదార్థాలు తగ్గిపోతే రాళ్లు ఏర్పడేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. ఇవి బఠాణీ గింజంత చిన్నవిగా ఉంటాయి లేదా గోల్ఫ్ బంతి పరిమాణం వరకు పెరుగుతాయి. ఎక్కువగా కాల్షియం ఆక్సలేట్‌తో ఏర్పడే ఈ రాళ్లు మూత్రవిసర్జనలో ఇబ్బంది, తీవ్రమైన పొత్తికడుపు లేదా నడుము నొప్పి, మూత్రంలో రక్తం, వికారం, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలను కలిగిస్తాయి

**యాపిల్ సైడర్ వెనిగర్, నిమ్మరసం..**

మూత్రపిండాల్లో రాళ్లు అనేక రకాలుగా ఉంటాయి. మూత్రనాళ ఇన్ఫెక్షన్ల కారణంగా స్ట్రువైట్ రాళ్లు ఏర్పడతాయి. తగినంత నీరు తాగకపోవడం లేదా శరీరంలో ద్రవాలు అధికంగా కోల్పోవడం వల్ల యూరిక్ యాసిడ్ రాళ్లు ఏర్పడే అవకాశం ఉంటుంది. అత్యంత సాధారణంగా కనిపించేవి కాల్షియం రాళ్లు. వీటిలో ఎక్కువ భాగం కాల్షియం ఆక్సలేట్ రూపంలో ఉంటాయి. ఆక్సలేట్ అంటే కొన్ని ఆహారాల్లో సహజంగా ఉండే పదార్థం. ఇది కాలేయంలో కూడా ఉత్పత్తి అవుతుంది. సాధారణంగా పెద్ద రాళ్లకు శస్త్రచికిత్స అవసరం అవుతుంది. అయితే చిన్న రాళ్లు బయటకు వెళ్లేందుకు కొన్ని సహజ మార్గాలు ఉపయుక్తంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. యాపిల్ సైడర్ వెనిగర్‌తో పాటు నిమ్మరసాన్ని కలిపి తీసుకోవడం కొందరికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ రెండింటిలోనూ ఉండే సిట్రిక్ యాసిడ్ కిడ్నీ రాళ్లను క్రమంగా కరిగించడంలో, మూత్రాన్ని క్షార స్వభావంలోకి మార్చడంలో సహాయపడుతుంది. రెండు టేబుల్ స్పూన్ల యాపిల్ సైడర్ వెనిగర్‌ను 6 నుంచి 8 ఔన్సుల శుద్ధి చేసిన నీటిలో కలిపి రోజంతా తాగవచ్చు. అయితే రోజుకు ఒక గ్లాసుకు మించి తీసుకోకూడదు. అధిక మోతాదులో తీసుకుంటే పొటాషియం స్థాయిలు తగ్గడం, ఎముకల బలహీనత వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

**నీళ్లను అధికంగా తాగాలి..**

కిడ్నీ రాళ్లు బయటకు వెళ్లే సమయంలో ఎక్కువగా నీరు తాగడం చాలా ముఖ్యం. తగినంత నీరు తాగకపోవడం కూడా రాళ్లు ఏర్పడటానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా చెప్పవచ్చు. రాళ్లు ఉన్న సమయంలో రోజుకు కనీసం 12 గ్లాసుల నీరు తాగడం వల్ల అవి త్వరగా బయటకు వెళ్లేందుకు సహాయపడతాయని చెబుతున్నారు. ఆ తర్వాత కూడా శరీరంలో నీటి కొరత రాకుండా చూసుకోవడం అవసరం. సెలరీ కూడా కిడ్నీ ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఇది శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను బయటకు పంపించడంలో సహాయపడుతుంది. ఒకటి లేదా రెండు సెలరీ కాడలను నీటిలో మరిగించి వచ్చిన ద్రావణాన్ని రోజంతా తాగవచ్చు. అయితే లోబీపీ ఉన్నవారు లేదా త్వరలో శస్త్రచికిత్స చేయించుకోబోతున్నవారు దీనిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవాలి. సెలరీ రసం, సెలరీ గింజలను మసాలాగా లేదా టీలో కూడా ఉపయోగించవచ్చు. రాజ్మా గింజలు మెగ్నీషియానికి మంచి మూలం. ఇవి కిడ్నీ రాళ్ల వల్ల కలిగే కొన్ని లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. రాజ్మా కాయలలోని గింజలను తీసిన తర్వాత మిగిలిన తొక్కలను శుద్ధి చేసిన నీటిలో సుమారు ఆరు గంటల పాటు మరిగించి, వచ్చిన ద్రావణాన్ని వడగట్టి చల్లార్చి ఒక రోజు మొత్తం తాగవచ్చు. ఇది నొప్పిని తగ్గించడంలో, మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో తోడ్పడుతుంది.

**డాండెలియన్ వేర్లు..**

సేంద్రీయ డాండెలియన్ వేర్లు మూత్రపిండాలను శుభ్రపరచడంలో, వాటి పనితీరును మెరుగుపరచడంలో ఉపయోగపడతాయి. ఇవి పిత్తరస ఉత్పత్తిని ప్రోత్సహించి వ్యర్థ పదార్థాలు బయటకు వెళ్లేందుకు, మూత్ర విసర్జన పెరిగేందుకు, జీర్ణక్రియ మెరుగుపడేందుకు సహాయపడతాయి. వీటిలో విటమిన్ ఎ, బి, సి, డిలతో పాటు పొటాషియం, ఇనుము, జింక్ వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. డాండెలియన్ రసాన్ని తాజాగా తయారు చేసుకుని లేదా టీ రూపంలో రోజుకు మూడు నుంచి నాలుగు కప్పులు తీసుకోవచ్చు.

దానిమ్మ రసం కూడా కిడ్నీ రాళ్ల నివారణలో ఉపయోగపడుతుంది. ఇది మూత్రంలోని ఆమ్లత్వాన్ని తగ్గించడంలో, భవిష్యత్తులో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని తగ్గించడంలో తోడ్పడుతుంది. అలాగే సహజ డిటాక్స్ పానీయంగా పనిచేసి శరీరంలోని మలినాలను బయటకు పంపించడంలో సహాయపడుతుంది. దానిమ్మ రసం తీసుకోవడం వల్ల ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

# ఒత్తిడి నిద్రలేమి సమస్యలను తగ్గించే

## హెర్బల్‌టీలు రోజూ తీసుకుంటే ఎంతో మేలు

ఒత్తిడి, ఆందోళన నేటి జీవనశైలిలో సర్వసాధారణ సమస్యలుగా మారాయి. ఇలాంటి సమయంలో చాలామంది మందులపై ఆధారపడుతుంటారు. అయితే కొన్ని సహజ మూలికలతో తయారుచేసిన హెర్బల్ టీలు మనసుకు ప్రశాంతతను అందించడంలో, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయని నిపుణులు సూచిస్తున్నారు. ఒక కప్పు వేడి హెర్బల్ టీ శరీరంతోపాటు మనసుకు కూడా సేదతీరే అనుభూతిని కలిగిస్తుంది. గ్రీన్ టీ ఒత్తిడిని తగ్గించేందుకు ఎక్కువగా ఉపయోగించే హెర్బల్ పానీయాల్లో ఒకటి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం, శరీరంలోని మలినాలను తొలగించడంలో సహాయపడటమే కాకుండా, ఇందులో ఉండే పాలీఫినాల్స్ ఆందోళనను తగ్గించడంలో కూడా ఉపయోగపడతాయని పేర్కొంటున్నారు. రోజ్ టీ కూడా నరాలను ప్రశాంతంగా ఉంచడంలో సహాయపడే పానీయంగా గుర్తింపు పొందింది. ముఖ్యంగా రాత్రి నిద్రకు ముందు దీనిని తీసుకుంటే మంచి నిద్రకు దోహదపడుతుందని చెబుతున్నారు. ఎండబెట్టిన గులాబీ రేకులను నీటిలో మరిగించి, అవి



ముదురు రంగులోకి మారిన తర్వాత వడగట్టి తాగవచ్చు.

**ప్యాషన్ ఫ్లవర్ టీ..**

ప్యాషన్ ఫ్లవర్ టీ కూడా ఒత్తిడి తగ్గించేందుకు సహజమైన మార్గంగా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే ఫ్లేవోన్ క్రైసిన్ అనే పదార్థం ఆందోళనను తగ్గించడంలో, ప్రశాంతమైన నిద్రకు తోడ్పడడంలో సహాయపడుతుంది. ఎండబెట్టిన ప్యాషన్ ఫ్లవర్‌ను నీటిలో మరిగించి వడగట్టి ఈ టీని తయారు చేసుకోవచ్చు. నిద్రలేమితో బాధపడేవారికి క్యామొమైల్ టీ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది తలనొప్పి, ఆందోళనను తగ్గించి శరీరాన్ని రిలాక్స్ చేయడంలో సహాయపడుతుంది. ఎండబెట్టిన క్యామొమైల్ పువ్వులను వేడి నీటిలో మరిగించి వడగట్టిన తర్వాత ఈ టీని తాగవచ్చు. లెమన్ బామ్ టీ కూడా సహజగా ప్రశాంతతను కలిగించే గుణాలు కలిగిన పానీయంగా మారింది. ఒత్తిడికి సంబంధించి శరీరంలో విడుదలయ్యే కార్టిసోల్ హార్మోన్ స్థాయిలను నియంత్రించడంలో, మానసిక ఉల్లాసాన్ని పెంచడంలో ఇది ఉపయోగపడుతుంది. పుదీనా కుటుంబానికి చెందిన ఈ మూలికతో తయారయ్యే టీకి ఆహ్లాదకరమైన సువాసన, రుచి ఉంటాయి.

**పెప్పర్‌మింట్ టీ..**

పెప్పర్‌మింట్ టీ కూడా ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడే మరో హెర్బల్ టీగా గుర్తింపు పొందింది. ఇందులో ఉండే మెంథాల్ సహజ కండరాల సడలింపుగా పనిచేసి శరీరానికి విశ్రాంతిని అందించడంలో తోడ్పడుతుంది. అంతేకాకుండా ఇందులో కెఫిన్ లేకపోవడం వల్ల ప్రశాంతమైన నిద్రకు కూడా దోహదపడుతుంది.

అయితే తీవ్రమైన ఒత్తిడి, ఆందోళన లేదా నిద్రలేమి సమస్యలు ఎక్కువకాలం కొనసాగితే ఇంటి చిట్కాలపై మాత్రమే ఆధారపడకుండా వైద్యులను లేదా మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించడం మంచిది.

# సొరకాయ చపాతీ కావలసిన పదార్థాలు



గోధుమపిండి : ఒక కప్పు, సొరకాయ తురుము: ఒక కప్పు, పచ్చిమిర్చి: రెండు, కొత్తిమీర, కరివేపాకు తురుము: కొద్దిగా, జీలకర్ర: ఒక టీస్పూన్, మిరియాల పొడి: అర టీస్పూన్, ఉప్పు: తగినంత, కారం: ఒక టీస్పూన్, నూనె: రెండు టేబుల్ స్పూన్లు.సొరకాయ విత్తనాలు

**తయారీ విధానం**

ఒక గిన్నెలో గోధుమపిండి, సొరకాయ తురుము, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర, కరివేపాకు, జీలకర్ర, మిరియాలపొడి, ఉప్పు, కారం వేసి బాగా కలిపి కొంచెం కొంచెం నీళ్లు పోస్తూ ముద్దలా కలపాలి. చివరగా ఒక టేబుల్ స్పూన్ నూనెవేసి మరోసారి కలిపి పది నిమిషాలు పక్కనపెట్టాలి. పిండి మిశ్రమాన్ని చిన్నచిన్న ముద్దలుగా చేసుకుని పిండివేస్తూ చపాతీలు ఒత్తుకోవాలి. స్టవ్‌మీద పెనం పెట్టి వేడయ్యాక చపాతీలను రెండు వైపులా నూనెవేస్తూ కాల్చుకుంటే వేడివేడి సొరకాయ చపాతీలు సిద్ధం.

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక
మంగళవారం, ఆగస్టు 04 2026





# చెడు భాషను వాడకండి
## యువతకు మనూ భాకర్ సందేశం



**న్యూఢిల్లీ:** ఒలింపిక్ షూటర్ మనూ భాకర్ తన సోషల్ మీడియా అకౌంట్‌లో ఓ మెసేజ్ పోస్టు చేశారు. చెడు భాష గురించి ఆమె తన మెసేజ్‌లో యువతకు సందేశం ఇచ్చారు. చెడుగా మాట్లాడడం మానుకోవాలని ఆమె యువతను కోరారు. తిట్టుకోవడం, దుర్భాషలాడడం .. మంచి పద్ధతి కాదు అని ఆమె అన్నారు. మీరు మాట్లాడే మాటలే మీ వ్యక్తిత్వాన్ని సూచిస్తాయన్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో రెండు పతకాలు గెలిచిన షూటర్ మనూ భాకర్.. తన ఎక్స్ అకౌంట్‌లో సుదీర్ఘ సందేశాన్ని పోస్టు చేశారు. మీ భాషే మీ వ్యక్తిత్వాన్ని సూచిస్తుందని, మీరెలాంటి వాళ్లో చెబుతోందని, మీ పదాలను తెలివిగా ఎంచుకోవాలని, ఎందుంటే మీరు అనుకున్నట్లే మీరు తయారు అవుతారన్నారు. చెడు భాషను వాడడం మంచి పద్ధతి కాదు అని, దుర్భాషలాడడం మానుకోవాలన్నారు. అలా చేస్తే నిర్మలంగా ఉండలేరన్నారు. కూల్‌గా ఉండం అంటే హార్డ్ వర్క్ చేయడమే అని, దయతో ఉండాలని, ఇతరుల పట్ల గౌరవాన్ని చూపాలన్నారు. మంచితనంతో విజయం సాధించాలన్నారు. మీ పేరెంట్స్, దేశాన్ని గర్వంగా నిలపాలన్నారు. ఈ విషయాన్ని మీకెందుకు చెబుతున్నానంటే, గత కొన్నేళ్ల నుంచి .

. చెడు భాషను వాడుతున్న తీరు మారిందన్నారు. చాలా మంది చాలా సాదా సీదాగా చెడు మాటలు మాట్లాడుతు న్నారని, దాన్నే కూల్‌గా భావిస్తున్నారని, రోజు వారీ మాటల్లో అమర్యాదకర భాషను వాడుతున్నట్లు షూటర్ మనూ భాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. తిట్టడం అంటే కూల్‌గా ఉండడం కాదన్నారు.

# వ్యవస్థ మొత్తం బ్రిజ్ భూషణ్‌నే
## కాపాడుతుంది వినేశ్ ఫోగట్



బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులపై మూడేళ్ల క్రితం మహిళా రెజ్లర్లు చేపట్టిన నిరసనలు దేశంలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. వీరి పోరాట ఫలితంగా బ్రిజ్ భూషణ్‌పై కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం ఢిల్లీ కోర్టు బ్రిజ్ భూషణ్‌కు క్లీన్ చిట్ ఇస్తూ తీర్పు వెలువరించింది. దీనిపై వినేశ్ ఫోగట్ స్పంది స్తూ.. బ్రిజ్ భూష్‌ణ్‌ను రక్షించడానికి వ్యవస్థ మొత్తం పనిచేసిందని ఆరోపించారు. దీనిపై న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. మహిళా రెజ్లర్లు తమ పోరాటాన్ని విడిచిపెట్టరని, ఢిల్లీ కోర్టు తీర్పుపై అప్పీల్‌కు వెళతామని ఆమె పేర్కొన్నారు. ఈ విషయం లో ఉన్నత న్యాయస్థానంలో అప్పీలు చేయాల ని తమ లీగల్ టీమ్‌కు సూచించామని వెల్లడించారు. అధికార పార్టీకి చెందిన ప్రముఖ నాయకుడిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయించడానికి ధైర్యాన్ని కూడగట్టుకుని వీధుల్లోకి వచ్చి నిరసనలు చేపట్టాం. కేసు వాపసు తీసుకోమని అతడు తన పలుకు బడితో, కండబలంతో ఫిర్యాదుదారులను బెదిరించాడని ఆమె ఆరోపించారు. అయినా భయపడకుండా తమ న్యాయపోరాటాన్ని కొనసాగించామని తెలిపారు. కానీ ఢిల్లీ కోర్టు అతడిని నిర్దోషిగా తేల్చడం మాకు తీవ్ర నిరా శను కలిగించిందని వాపోయారు. అయినా దీనిపై వెనుకడుగు వేయమని, న్యాయం జరిగే వరకు పోరాడతామని పేర్కొన్నారు.

# నీరజ్ చోప్రా సలహాతోనే మెడల్ వరించింది
## కాంస్య విజేత యశ్‌వీర్ సింగ్




గ్లాస్గో వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత జావెలిన్ త్రోయర్ యశ్‌వీర్ సింగ్ అద్భుత ప్రదర్శనతో కాంస్య పతకాన్ని సాధించాడు. ఈ చరిత్రాత్మక విజయం వెనుక ఒలింపిక్ ఛాంపియన్ నీరజ్ చోప్రా చివరి క్షణంలో ఇచ్చిన చిన్న సలహానే కారణమని యశ్‌వీర్ వెల్లడించాడు. టోర్నీ ముగించుకుని ఢిల్లీలోని ఐజీఐ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు అభిమానులు ఘన స్వాగతం పలికారు.ఈ నేపథ్యంలో యశ్‌వీర్ మీడియాతో మాట్లాడుతూ.. 'నా ఆఖరి త్రోకు ముందు నీంజ్ భాయ్ నన్ను ఎంతో ప్రోత్సహించాడు. జావెలిన్‌ను వేసేటప్పుడు దానిని వన్ లైన్‌లోనే ఉంచమని చెప్పాడు. ఆయన ఇచ్చిన సలహాను పాటిస్తూ నా అత్యుత్తమ ప్రదర్శన 85 .41 మీటర్ల దూరానికి ఈటెను విసిరి మూడో స్థానంతో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాను' అని యశ్‌వీర్ ఆనందం వ్యక్తం చేశాడు. పోటీలోని చివరి రౌండ్‌కు ముందు యశ్‌వీర్ 81.33 మీటర్ల త్రోతో ఏడో స్థానంలో ఉన్నాడు. ఆ సమయంలో దక్షిణాఫ్రికాకు చెందిన డౌ స్మిత్ 82.88 మీటర్లతో మూడో స్థానంలో ఉన్నాడు. ఇక చివర్లో నీరజ్ ఇచ్చిన సలహాను అమలు చేసి.. యశ్‌వీర్ కాంస్య పతకాన్ని ముద్దాడాడు.

**'వన్ లైన్' అంటే ఏమిటి:**

జావెలిన్ విసిరేటప్పుడు ఈటెను చెవికి దగ్గరగా ఉంచి, భుజాలను కదిలించే దిశలోనే ఒకే సరళరేఖలో నిలబెట్టడం ద్వారా ఎక్కువ దూరం విసిరేందుకు బలం చేకూరుతుంది. అంతేకాకుండా భుజంపై పడే ఒత్తిడి కూడా తగ్గుతుంది. నీరజ్ ఇచ్చిన ఈ సూచనతో యశ్‌వీర్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ త్రోను నమోదు చేసి, పతకంతో మెరిశాడు. తన జీవితంలోనే అతిపెద్ద టోర్నమెంట్‌లో చేశాడు.

# రియాలిటీ షోలో మెరిసిన టీమిండియా బౌలింగ్ కోచ్




భారత పురుషుల క్రికెట్ జట్టు ఫాస్ట్ బౌలింగ్ కోచ్, దక్షిణాఫ్రికా మాజీ స్టార్ పేసర్ మోర్నీ మోర్కెల్ వినోద రంగంలో సరికొత్త అవతాంమెత్తి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న 'ఖత్రోన్ కే ఖిలాడీ' రియాలిటీ షో 15వ సీజన్‌లో మోర్కెల్ ప్రత్యేక అతిథిగా మెరిశాడు. ఈ ఆగస్టు 1న ప్రారంభమైన ఈ షోలో మోర్కెల్ ఎంట్రీ ఇవ్వడం అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. దీనికి సంబంధించిన ప్రోమోను షో నిర్వాహకుల రిలీజ్ చేశారు.ఈ సీజన్ మొదటి ఎపిసోడ్‌లోనే రోహిత్ శెట్టి పోటీదారులకు మోర్కెల్‌ను పరిచయం చేస్తూ, రాబోయే సవాలు ఎంత కఠినంగా ఉండబోతోందో హెచ్చరించాడు. ఇందులో భాగంగా మోర్కెల్ విసిరే బుల్లెట్ లాంటి బంతులను క్యాచ్ పట్టడమే కంటెస్టెంట్లకు ఇచ్చిన ప్రధాన స్టంట్. ఈ టాస్క్‌లో మోర్కెల్ గంటకు 140 నుంచి 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు. రాకెట్ వేగంతో బంతులు విసిరిన మోర్కెల్ కంటెస్టెంట్లకు చెమటలు పట్టించాడు.

ఇక అతడి కెరీర్ విషయానికి వస్తే... సౌతాఫ్రికా తరఫున 86 టెస్టులు, 117 వన్డేలు, 44 టి20 మ్యాచ్‌లలో ప్రాతినిధ్యం వహించాడు. అంతర్జాతీయంగా మొత్తం 544 వికెట్లు తీసిన మోర్కెల్.. తన కెరీర్‌లో ఎక్కువ బౌన్స్, వేగంతో బంతులు వేసి బ్యాటర్లను భయపెట్టేవాడు. 'ఖత్రోన్ కే ఖిలాడీ' రియాలిటీ షోను సౌతాఫ్రికాలోని కేప్‌టౌన్‌లో చిత్రీకరించారు.

ఈ తాజా సీజన్‌లో, రోహిత్ శెట్టి పర్యవేక్షణలో కంటెస్టెంట్లు భయానక స్టంట్లు చేస్తుండగా, మోర్కెల్ తన బౌలింగ్‌తో షోలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.

## బ్రిజ్ భూషణ్‌కు కోర్టులో ఊరట
### స్పందించిన మహిళా రెజ్లర్లు

భారత మహిళా రెజ్లర్లు దాఖలు చేసిన లైంగిక వేధింపుల కేసులో భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు ఢిల్లీ కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసులో ఆయన్ను నిర్దోషిగా ప్రకటిస్తూ.. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ అశ్విని పన్వార్ తీర్పు వెలువరించారు. ఈ కేసులో సహ నిందితుడిగా ఉన్న డబ్ల్యూఎఫ్ఐ మాజీ అసిస్టెంట్ సెక్రటరీ వినోద్ తోమర్‌ను కూడా కోర్టు నిర్దోషిగా ప్రకటించింది.ఢిల్లీ కోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రముఖ రెజ్లర్లు వినేశ్ ఫోగాట్, బజరంగ్ పూనియాలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తీర్పు వెలువడిన వెంటనే వారు సంయుక్త ప్రకటన విడుదల చేస్తూ... అధికార పక్షానికి చెందిన బలమైన నాయకుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించడానికే తాము ఎంతో ధైర్యంతో జంతర్ మంతర్ వద్ద వీధిపోరాటాలు చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు. తమ అధికార, ఆర్థిక బలంతో బ్రిజ్ భూషణ్ అనేక మంది బాధితులను బెదిరించి ఫిర్యాదులను వెనక్కి తీసుకునేలా చేశారని తెలిపారు.

## రహానే రిటైర్మెంట్‌తో మొదలైన చర్చ భారత క్రికెట్‌కు
### మరో ఐదుగురు సీనియర్లు గుడ్‌బై చెప్పనున్నారా



టీమిండియా మాజీ వైస్ కెప్టెన్ అజింక్య రహానే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో భారత క్రికెట్‌లో కొత్త చర్చ మొదలైంది. గత కొన్నేళ్లుగా జాతీయ జట్టుకు దూరగా ఉన్న రహానే, ఇకపై అన్ని ఫార్మాట్ల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ నిర్ణయం తర్వాత జట్టుకు దూరంగా ఉన్న మరికొందరు సీనియర్ ఆటగాళ్లు కూడా త్వరలోనే రిటైర్మెంట్ ప్రకటించే అవకాశాలపై ఊహాగానాలు జోరందుకున్నాయి. ఒకప్పుడు భారత టెస్ట్ జట్టుకు కీలక బ్యాటర్‌గా, వైస్ కెప్టెన్‌గా సేవలందించిన అజింక్య రహానే గత మూడేళ్లుగా జాతీయ జట్టులో స్థానం దక్కించుకోలేకపోయాడు. దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించినప్పటికీ సెలెక్టర్లు అవకాశాలు ఇవ్వకపోవడంతో చివరికి అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలకాలని నిర్ణయించుకున్నాడు.రహానే నిష్క్రమణతో భారత క్రికెట్‌లో ఒక ముఖ్యమైన అధ్యాయం ముగిసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు టీమిండియా స్వింగ్ స్పెషలిస్ట్ భువనేశ్వర్ కుమార్ ఇప్పటికీ దేశవాళీ క్రికెట్, ఐపీఎల్‌లో మంచి ప్రదర్శనలు చేస్తూనే ఉన్నాడు. ఇటీవల జరిగిన సీజన్‌లోనూ కీలక వికెట్లు తీసి తన అనుభవాన్ని మరోసారి నిరూపించాడు. అయినప్పటికీ భారత జట్టులో అవకాశాలు లేకపోవడంతో అతని భవి ష్యత్తుపై అనుమానాలు వ్యక్తమవుతున్నా యి. ఇదే పరిస్థితి కొనసాగితే భువీ కూడా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికే అవకాశం ఉందని ప్రచారం సాగుతో ంది.సుదీర్ఘకాలం భారత పేస్ దళానికి నాయకత్వం వహించిన ఇషాంత్ శర్మ కూడా జాతీయ జట్టుకు చాలా కాలంగా దూరంగా ఉన్నాడు. చివరిసారిగా భారత్ తరఫున మరో మ్యాచ్ ఆడి గౌరవప్రదంగా రిటైర్మెంట్ ప్రకటి ంచాలని భావిస్తున్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో ఆ అవకాశం దక్కే సూచనలు కనిపించడం లేదు. దీంతో ఆయన కూడా త్వరలోనే అధికారికంగా వీడ్కోలు ప్రకటించే అవకాశాలు ఉన్నాయని క్రీడా వర్గాలు భావిస్తున్నాయి. టెస్ట్ క్రికెట్‌లో భారత్ తరఫున ట్రిబుల్ సెంచరీ సాధించిన అరుదైన బ్యాటర్లలో ఒకడైన కరుణ్ నాయర్‌కు కూడా జట్టులో అవకాశం దక్కడం లేదు. చాలా కాలం తర్వాత జట్టులోకి వచ్చినా వచ్చిన అవకాశాలను పూర్తిగా వినియోగించుకో లేకపోవడంతో మళ్లీ జట్టుకు దూరమయ్యాడు. ప్రస్తుతం అతని రీఎంట్రీ అవకాశాలు కూడా చాలా స్వల్పంగానే కనిపిస్తున్నాయి. మరోవైపు ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ కూడా యువ ఆటగాళ్ల రాకతో తీవ్ర పోటీని ఎదుర్కొం టున్నాడు. కొత్త తరానికి ప్రాధాన్యం పెరగడం తో అతని అవకాశాలు తగ్గిపోయాయి. ఈ పరిస్థితుల్లో శార్దూల్ కూడా తన భవిష్యత్తుపై త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉంద ని సమాచారం. భారత స్టార్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ కూడా జాతీయ జట్టుకు దూరంగా ఉన్నాడు. దేశవాళీ క్రికెట్‌లో రాణి స్తున్నప్పటికీ అతడికి అవకాశాలు రాకపో వడంతో అభిమానుల్లోనూ చర్చ మొదలైంది. రహానే రిటైర్మెంట్ అనంతరం భువనేశ్వర్ కుమార్, ఇషాంత్ శర్మ, కరుణ్ నాయర్, శార్దూల్ ఠాకూర్, మహమ్మద్ షమీ భవిష్య త్తుపై ప్రచారం జోరుగా సాగుతున్నప్పటికీ, వీరిలో ఎవరూ ఇప్పటివరకు అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు ప్రకటించలేదు.

## కోహ్లీ కోపం వెనుక దురుద్దేశం ఉండదు
### మాజీ అంపైర్ అనిల్ చౌదరి




టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ మైదానంలో చూపించే ఆవేశం వెనుక ఎలాంటి దురుద్దేశాలు ఉండవని మాజీ అంతర్జాతీయ అంపైర్ అనిల్ చౌదరి స్పష్టం చేశారు. జియోహాట్‌స్టార్ టాక్ షోలో పాల్గొన్న ఆయన, కోహ్లీ లాంటి ఎనర్జిటిక్ ప్లేయర్లు ఉన్నప్పుడే క్రికెట్‌కు అసలైన మజా వస్తుందని పేర్కొన్నారు.'చిన్నప్పటి నుంచి విరాట్‌కు అంపైరింగ్ చేయడం వల్ల అతని మనస్తత్వం నాకు తెలుసు. కొన్నిసార్లు మైదానంలో చాలా తీవ్రంగా స్పందించినప్పటికీ, మనం సరైన నిర్ణయం ఇస్తే వెంటనే 'థంబ్స్ అప్' చూపిస్తాడు. ఓవర్ల మధ్యలో మా దగ్గరకు వచ్చి ఎంతో ఆప్యాయంగా మాట్లాడతాడు. విరాట్ లాంటి క్రీడాకారులు లేకపోతే క్రికెట్ మ్యాచలు ఎంతో బోరింగ్‌గా మారుతాయి' అని అనిల్ చౌదరి వివరించారు. ఉత్తరాది ఆటగాళ్ల రక్తంలోనే పోటీతత్వం, వేడి ఉంటాయని, అది హద్దులు దాటనంత వరకు ఆటకి అందాన్ని ఇస్తుందని అభిప్రాయపడ్డారు. మరోవైపు మైదానంలో నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో బ్యాటర్లు ముందే క్రీజ్ దాటడంపై స్పందిస్తూ.. రాబోయే ఒకటి లేదా రెండేళ్లలో ఐసీసీ కీలక మార్పులు తీసుకువస్తుందని చౌదరి అన్నారు. వరుసగా తప్పులు చేస్తే పరుగుల జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయని అనిల్ జోస్యం చెప్పారు.

అలాగే సీనియర్ ఫాస్ట్ బౌలర్ ఉమేష్ యాదవ్ మాట్లాడుతూ, ఒత్తిడి సమయాల్లో అంపైర్లను ఇబ్బంది పెట్టడానికి బౌలర్లు చమత్కారంగా 'కళ్లద్దాలు పెట్టుకో వచ్చు కదా సార్.. ఏమైనా మంచు కప్పేసి ందా అని కామెంట్లు చేస్తూ ఆటలో వినోదాన్ని నింపుతారని వెల్లడించారు.


## టీమిండియా మాజీ కోచ్ దిలీప్
### భావోద్వేగభరితమైన లేఖ

భారత పురుషుల క్రికెట్ జట్టుతో తనకున్న ఐదేళ్ల సుదీర్ఘ అనుబంధానికి తెరపడటంతో ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. 2021 నవంబర్‌లో జట్టులో చేరిన హైదరాబాద్‌కు చెందిన దిలీప్ కాంట్రాక్ట్ ముగియడంతో తన పదవి నుంచి వైదొలిగారు. అతడి ఆయన స్థానంలో శుభదీప్ ఘోష్ నూతన ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆగస్టు 15 నుంచి శ్రీలంకతో జరగనున్న రెండు మ్యాచ్‌ల సిరీస్‌కు ఘోష్ జట్టుతో కలసి కానున్నారు.ఈ సందర్భంగా దిలీప్ సోషల్ మీడియా వేదికగా ఒక సుదీర్ఘ సందేశాన్ని పంచుకున్నారు. 'టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా ఈ ఐదేళ్ల అనుభూతిని మాటల్లో వర్ణించడం చాలా కష్టం. భారత జట్టులోకి అడుగుపెట్టినప్పుడు నిబద్ధతతో పనిచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాను.

నాకు ఇష్టమైన ఆట లో ఫీల్డింగ్ ద్వారా దేశం కోసం నా వంతు పాత్ర పోషించినందుకు ఎంతో గర్విస్తున్నాను' అని ఆయన పేర్కొన్నారు. 2023 వన్డే ప్రపం చకప్ సమయంలో డ్రెస్సింగ్ రూమ్‌లో మ్యాచ్ అనంతరం ఇచ్చే 'ఫీల్డింగ్ మెడల్' సంప్ర దాయాన్ని ప్రారంభించి ఆటగాళ్లలో సరికొత్త ఉత్సాహాన్ని నింపిన ఘనత దిలీప్‌కే దక్కు తుంది. ఈ సంప్రదాయం క్రీడాకారుల్లో విపరీ తమైన పోటీతత్వాన్ని, నవ్వులను నింపిందని, ఈ జ్ఞాపకాలు తన గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని దిలీప్ గుర్తుచే సుకున్నారు.


మంచితనం
MANCHITANAM JOURNALIST DAILY
TGTEL/25/A4111

# ఇస్లామిస్టులతో కలిశాక లెఫ్టిస్టులు అవుతున్నారు కంగనా రనౌత్



**న్యూఢిల్లీ:** బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ఇవాళ తన ఎక్స్ అకౌంట్‌లో ఓ వీడియోను పోస్టు చేశారు. దాంట్లో ఆమె తన ఫీలింగ్ వ్యక్తం చేశారు. తానొక జాగృతి చెందిన హిందువు మహిళను అని ఆమె పేర్కొన్నారు. అయితే ఇస్లామిస్టులతో కలిసిన తర్వాత హిందూ మహిళలు కరుడుకట్టిన వామపక్షవాదుల తరహా మారుతున్నట్లు ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యస్థ హిందువు మహిళగా ఉన్న తాను జాగృతి చెందిన హిందువుగా మారినట్లు పేర్కొన్నారు. కొన్ని రోజుల క్రితం కాక్రోచ్ జనతా పార్టీపై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారామె. సీజేపీ ఓ మురికికాలువ అంటూ ఆమె తన ఎక్స్‌లో వివాదాస్పద పోస్టు చేశారు. తాజా వీడియో మెసేజ్‌లో కంగనా రనౌత్ మాట్లాడుతూ.. ఒక ఫీలింగ్ షేర్ చేసుకోవాలని ఉందన్నారు. పార్లమెంట్‌కు వెళ్లడం ఆలస్యం అవుతున్నా, తన ఫీలింగ్‌ను పంచుకోవడం ముఖ్యమన్నారు.ఫిల్మ్ ఇండస్ట్రీలో మహిళల గురించి ఆమె తన వీడియోలో ప్రస్తావించారు. అనేక మంది హిందువు మహిళలతో తనకు పరిచంయ ఉందని, కానీ ఎవరికీ రాజకీయంగా కానీ, మతపరంగా కానీ చాలా వరకు మహిళల్లో అవగాహన ఉండేదికాదన్నారు. సాధారణంగా యువతలో ఇలాంటి లక్షణాలు కనిపిస్తుంటాయని, వాళ్లు తటస్థంటా ఉంటారన్నారు. కానీ ఇస్లామిస్టులతో పరిచయం ఏర్పడిన తర్వాత.. ఆ మహిళల్లో మార్పులు వస్తుంటాయని కంగనా అన్నారు. ఇస్లామిస్టులతో కలిసిన తర్వాత లెఫ్టిస్టులు అవుతారని, దీంట్లో ఎటువంటి నష్టం లేదని, ఎందుకంటే రాజ్యాంగం వాళ్లకు ఆ స్వేచ్ఛ ఇచ్చిందని, మనకు కావాల్సిన ఏదైనా మతాన్ని కానీ, ఐడియాలజీని కానీ స్వీకరించవచ్చు అన్నారు.అయితే తాను ఇప్పుడు మధ్యస్థ హిందువును కాదు అన్నారు. అయితే ఇప్పుడు తనను వేధిస్తున్నారని, సంఘ్‌పరివార్‌లో ఎప్పుడు చేరానని అడుతున్నారని, ఇప్పుడు నేనొక జాగృతి పొందిన హిందువును అని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ తరహా లాంటి హిందువును అని, మార్పిడి జరగాలని కోరుతున్నానని, తానెందుకు మార్పిడి కావొద్దన్నారు. హిందువు మహిళలు ఓ నిర్దిష్ట ఐడియాలజీ ఐడెంటిటీ కోసం పోరాటం చేయాలన్నారు. మార్పిడితో చైతన్యం పొందాలని, మరి ఆ దారిని ఎందుకు మూసివేస్తున్నారని ఆమె అడిగారు.

# కాసుల కళ వేరే అంట అవి పూసుకు తిరగాలంటా ఆలోచింపజేసేలా అమీర్ లోగ్ సాంగ్



రమణారెడ్డి సోమ డైరెక్ట్ చేస్తున్న యూత్‌ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్ అమీర్ లోగ్ ఎంసీ హరి, మనోజ్, శశిధర్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ చిత్రంలో వేదా జలంధర్, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయి యోగి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగస్టు 21న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ నుంచి విడుదల చేస్తున్న ఒక్కో పాట సెపరేట్ స్టైల్‌లో సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి.తాజాగా మేకర్స్ కాసుల కళ అంటూ సాగే లిరికల్ వీడియో సాంగ్‌ను లాంచ్ చేశారు. రెక్కలు కదలాడందే చిక్కులు విడిపోవంట లెక్కలు సరితూగే వేళ.. పిక్కలు పరుగాడందే డొక్కలు నిదరోవంట.. కాసుల కళ వేరే అంటా.. అవి పూసుకు తిరగాలంటా అనే లిరిక్స్‌తో హైదరాబాద్‌లో కాసులు సంపాదనలో పడే కష్టాలు ఎలా ఉంటాయో కండ్లకు కట్టినట్టు చూపించనున్నట్టు విజువల్స్‌తో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ సాంగ్‌కు హైదరాబాదీలంతా కనెక్ట్ అవడం గ్యారంటీ అని లిరిక్స్ చెప్పకనే చెబుతు న్నాయి. కాసుల కళ.. ఒకపాట కాదు.. మన జీవితంలో చాలా మందికి కనెక్ట్ అయ్యే ఒక ఎమోషన్ అంటూ రిలీజ్ చేసిన ఈ పాటపై మీరూ ఓ లుక్కేయండి.ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన అవ్వల్ దావత్ సాంగ్‌తోపాటు హైదరాబాదీ ర్యాప్ స్టైల్‌లో సాగే 'సీదా హెలికాప్టర్ షాట్' సాంగ్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. అమీర్ లోగ్ తెలుగు రాష్ట్రాల పంపిణీ హక్కులను టాలీవుడ్ యాక్టర్ రానాకు చెందిన స్పిరిట్ మీడియా సొంతం చేసుకుంది. హైదరాబాద్ గల్లీ బ్యాక్‌డ్రాప్‌లో ముగ్గురు స్నేహితుల మధ్య కథ నేపథ్యంలో కామెడీతోపాటు కంటెంట్‌ను నమ్మి వస్తున్న మూవీని అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై మాధవి రెడ్డి సోమ తెరకెక్కిస్తున్నారు.

# ఇరుముడి నుంచి యాలాలో యాలాలో ఫ్యామిలీ మెలోడీతో ఎమోషన్స్‌కు శ్రీకారం




మాస్ మహారాజా రవితేజ హీరోగా, కుటుంబ కథా చిత్రాల దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఇరుముడి' పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ ఎమోషనల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతుండటంతో ప్రమోషన్లను మేకర్స్ వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో చిత్రం నుంచి రెండో సింగిల్ 'యాలాలో యాలాలో.. వెన్నెల్లో ఎన్నెన్ని ముచ్చట్లో..' అనే మధురమైన ఫ్యామిలీ మెలోడీని విడుదల చేశారు. కుటుంబ బంధాలు, ఆప్యాయత, భావోద్వేగాలను ప్రతిబింబించేలా రూపొందిన ఈ పాట తొలి వినికిడిలోనే ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

ఈ పాటకు ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ హృదయాన్ని హత్తుకునే సాహిత్యం అందించగా, సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ తన మెలోడీ స్వరాలతో పాటను మరింత అందంగా తీర్చిదిద్దారు. విడుదల చేసిన పోస్టర్‌లో రవితేజ తన కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా కనిపించడం సినిమా భావోద్వేగ నేపథ్యాన్ని ప్రతిబింబిస్తోంది. ఇప్పటికే విడుదలైన తొలి పాట 'ఇరుముడి కట్టు' భక్తి గీతంగా మంచి ఆదరణ పొందింది. యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో నిలిచిన ఆ పాట తర్వాత ఇప్పుడు 'యాలాలో యాలాలో'తో సినిమా మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. 'ఇరుముడి'లో రవితేజ ఇప్పటివరకు చేయని ఓ విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారని చిత్రబృందం చెబుతోంది. తండ్రీ–కూతుళ్ల అనుబంధాన్ని ప్రధానాంశంగా తీసుకున్న ఈ కథలో అయ్యప్ప స్వామి దీక్షకు కూడా కీలక ప్రాధాన్యం ఉంది.తన కూతురి కోసం జీవితాన్ని మార్చుకునే ఓ తండ్రి ప్రయాణాన్ని భావోద్వేగభరితంగా చూపించనున్నట్లు తెలుస్తోంది. సోషల్ మీడియాలో సినిమా విడుదల తేదీపై వస్తున్న ఊహాగానాలకు కూడా మేకర్స్ తెరదించారు. ముందుగా ప్రకటించినట్లుగానే ఆగస్టు 21న 'ఇరుముడి' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుందని అధికారికంగా స్పష్టం చేశారు. కుటుంబ అనుబంధాలు, ఆధ్యాత్మి కత, మాస్ యాక్షన్ అంశాల సమ్మేళనంగా రూపొందుతున్న 'ఇరుముడి' రవితేజ కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందనే నమ్మ కంతో అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# ది ప్యారడైజ్‌తో నాని కొత్త రికార్డు ప్రీ రిలీజ్ బిజినెస్‌లో కెరీర్ బెస్ట్



నేచురల్ స్టార్ నాని మార్కెట్ రోజురోజుకూ విస్తరిస్తుండగా, ఆయన నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'ది ప్యారడైజ్' విడుదలకు ముందే ట్రేడ్ వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. థియేట్రికల్ హక్కుల వ్యాపారంలో ఈ సినిమా నాని కెరీర్‌లోనే అత్యధిక ప్రీ రిలీజ్ బిజినెస్ నమోదు చేసిన చిత్రంగా నిలిచే దిశగా దూసుకెళ్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, తెలుగు రాష్ట్రాల్లోనే ఈ చిత్రం థియేట్రికల్ బిజినెస్ రూ.82 కోట్ల నుంచి రూ.84 కోట్ల వరకు చేరినట్లు తెలుస్తోంది. దీంతో నాని మార్కెట్ స్థాయి మరో మెట్టుకు చేరిందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

సినిమా నైజాం థియేట్రికల్ హక్కులను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సుమారు రూ.37 కోట్లకు సొంతం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఒప్పందంలో రికవరీ క్లాజ్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ డీల్‌లో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగవంశీ, నిర్మాత సుధాకర్ చెరుకూరి భాగస్వాములుగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. నైజాం ప్రాంతంలోనే ఈ స్థాయి బిజినెస్ జరగడం నాని కెరీర్‌లో అరు దైన మైలురాయిగా భావిస్తున్నారు. కోస్తాంధ్ర హక్కుల కోసం కూడా డిస్ట్రిబ్యూటర్ల మధ్య తీవ్ర పోటీ నెలకొన్నట్లు సమాచారం. అక్కడ కూడా సుమారు రూ.35 కోట్ల స్థాయిలో బిజినెస్ పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తు న్నాయి.అటు రాయలసీమ (సీడెడ్) హక్కుల విషయంలో నిర్మాతలు రూ.12 కోట్ల నాన్–రిఫండబుల్ అడ్వాన్స్ కోరుతున్నట్లు తెలుస్తోంది. పలువురు డిస్ట్రిబ్యూటర్లు ఆసక్తి చూపుతున్నప్పటికీ, తుది ఒప్పందం ఇంకా ఖరారు కాలేదని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. గతంలో నాని నటించిన 'హిట్ 3' సినిమా సుమారు రూ.40 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్‌తో ఆయన కెరీర్‌లో అత్యధిక రికార్డు సృష్టించింది. ఇప్పుడు 'ది ప్యారడైజ్' ఆ సంఖ్యను దాదాపు రెట్టింపు చేస్తూ కొత్త బెంచ్‌మార్క్‌ను నమోదు చేస్తున్నట్లు తెలుస్తోంది. 'దసరా', 'సరిపోదా శనివారం' వంటి వరుస విజయాలతో నాని పాన్ ఇండియా మార్కెట్ మరింత బలపడిందని ఈ బిజినెస్ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న 'ది ప్యారడైజ్' ను సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. విడుదలకు ఒక రోజు ముందు అంటే సెప్టెంబర్ 23న ఇండియా, ఓవర్సీస్ మార్కెట్లలో ప్రత్యేక ప్రీమియర్ షోలను కూడా నిర్వహించనున్నట్లు సమాచారం.

# అగధ ట్రైలర్ విడుదల మంత్ర తంత్రాల రహస్యాలతో ఉత్కంఠ రేపుతున్న ఎంఎస్ రాజు





ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎంఎస్ రాజు మరో విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న మిస్టికల్ థ్రిల్లర్ 'అగధ' ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తుండగా, తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది. కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ నూతా బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు నిర్మిస్తున్నారు. ఆగస్టు 14న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలను చిత్రబృందం వేగవంతం చేసింది. అందులో భాగంగా విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను థ్రిల్లింగ్ ప్రపంచంలోకి తీసుకెళ్తోంది

ట్రైలర్ ప్రారంభం నుంచే మిస్టరీ, ఆధ్యాత్మికత, మంత్ర తంత్రాల నేపథ్యాన్ని ఆసక్తికరంగా పరిచయం చేశారు. "మంత్ర తంత్ర విద్యలకు అందని శక్తి ఉంది... దాని గురించి నాకు తెలియాలి" అంటూ కామాక్షి భాస్కర్ల చెప్పే డైలాగ్ ట్రైలర్‌కు హైలైట్‌గా నిలిచింది. ఈ ఒక్క డైలాగ్‌తోనే సినిమాలో అతీంద్రియ శక్తులు, రహస్యాల చుట్టూ తిరిగే కథ ఉండబోతుందనే సంకేతాలు ఇచ్చారు. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సినిమాటోగ్రఫీ ట్రైలర్‌కు ప్రధాన బలంగా కనిపిస్తున్నాయి. ప్రతి ఫ్రేమ్‌లోనూ ఉత్కంఠను పెంచేలా ఎంఎస్ రాజు కథనాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. మిస్టరీతో పాటు భావోద్వేగాలు, సస్పెన్స్ అంశాలను సమతూకంగా మేళవించినట్టు ట్రైలర్ స్పష్టం చేస్తోంది.

కామాక్షి భాస్కర్ల తన పాత్రలో ఎంతో ఎమోషన్‌ను ప్రదర్శించగా, శ్రవణ్ రెడ్డి కూడా కథలో కీలకమైన పాత్రలో ఆకట్టుకునేలా కనిపిస్తున్నారు. వీరితో పాటు ఇతర నటీన టులు కూడా కథకు తగ్గట్టుగా తమ పాత్రలకు న్యాయం చేసినట్లు ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది. ఎంఎస్ రాజు గతంలో కుటుంబ కథా చిత్రాలు, ప్రేమకథలతో విజయాలు అందుకున్నప్పటికీ, ఈసారి పూర్తిగా భిన్నమైన జానర్‌ను ఎంచుకోవడం ఆసక్తికరంగా మారింది. అతీంద్రియ శక్తులు, మంత్ర తంత్రాలు, పురాతన రహస్యాల నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందనే నమ్మకంతో చిత్రబృందం ఉంది. ఇప్పటికే ట్రైలర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. విజువల్స్, కాన్సెప్ట్, కామాక్షి భాస్కర్ల నటనపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'అగధ' చూడాల్సి ఉంది.

# ఓటీటీలోనూ దీవానా దూకుడు 50 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాల మైలురాయి చేరుకుందిగా




థియేటర్లలో మంచి ఆదరణ పొందిన చిత్రం దీవానా. యువ నటులు హర్షిత్ రెడ్డి, స్నేహా మణిమేగలై ప్రధాన పాత్రల్లో రూపొందిన 'దీవానా' చిత్రం ఇప్పుడు ఓటీటీలోనూ అదే జోరును కొనసాగిస్తోంది. ప్రముఖ ఓటీటీ వేదిక ఆహాలో ఇటీవల స్ట్రీమింగ్‌కు వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణను సొంతం చేసుకుంటూ అరుదైన రికార్డును నమోదు చేసింది.ఆహాలో విడుదలైనప్పటి నుంచి 'దీవానా' ఏకంగా 50 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాలు పూర్తి చేసి మరో మైలురాయిని అందుకుంది. థియేటర్లలో పాజిటివ్ టాక్‌తో ఆకట్టుకున్న ఈ సినిమా, ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకుల మన్ననలు కూడా పొందుతుండటం విశేషం. మంచి కథ, భావోద్వేగాలు, వినోదం కలగలిసిన ఈ చిత్రం కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకు ంటోందని ఓటీటీ వర్గాలు చెబుతున్నాయి.

ఈ చిత్రంలో హర్షిత్ రెడ్డి, స్నేహా మణిమేగలై జంటగా నటించగా, ప్రముఖ నటులు నరేష్ విజయ్ కృష్ణ, ఝాన్సీ, బలగం వేణు, జీవన్ కుమార్, టోనీ కీలక పాత్రల్లో కనిపించి కథకు బలాన్నిచ్చారు. వీరి నటన కూడా సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'దీవానా' చిత్రాన్ని వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి సంయుక్తంగా నిర్మించారు. గీతా ఆర్ట్స్, వి స్టూడియోస్, అర్హా మీడియా బ్యానర్లపై రూపొందిన ఈ సినిమాకు ఈశ్వర్ చంద్ర సంగీతాన్ని అందించారు. మీరు ఇప్పటివరకు చూడకపోతే ఓ లుక్కే యండి మరి.

# దీపిక పదుకొనే ఎమోషనల్ పోస్ట్ ఈ సమయంలోనూ కూతురే నా ప్రపంచం

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపిక పదుకొనే మరోసారి తన మాతృత్వ అనుభూతులను అభిమానులతో పంచుకుంటూ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ చేశారు. ప్రస్తుతం రెండోసారి గర్భవతిగా ఉన్న దీపిక, షూటింగ్‌లకు కొంత విరామం ఇచ్చి కుటుంబ సభ్యులతో విలువైన సమయాన్ని గడుపుతు న్నారు. ముఖ్యంగా తన కుమార్తె దువాతో గడిపే ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన రీల్ ద్వారా వెల్లడించారు.తాజా వీడియోలో గర్భధారణ సమయంలో తల్లిగా ఎదురవుతున్న అనుభూ తులను ఎంతో హృదయానికి హత్తుకునేలా వివరించారు. "గర్భవతిగా ఉన్నప్పుడు బరువ లు ఎత్తకూడదని చాలామంది చెబుతుంటారు. కానీ నా చిన్నారి దువాను ఎత్తుకుని గడిపే ప్రతి క్షణం నాకు అపారమైన ఆనందాన్ని ఇస్తుంది. ఆ క్షణాలను నేను ఎప్పటికీ మిస్ కావాలనుకోను" అంటూ ఆమె రాసిన క్యాప్షన్ అభిమానులను ఆకట్టుకుంటోంది.దీపిక చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చేస్తున్నారు.

**Printed by Published by Derangula Rani on behalf of Derangula Rani, printed at and published at 45-238/3, Srinivas Nagar, Jagathgirigutta, Qutubullapur editor Derangula Rani.VASISTA PRINTERS18-97, #306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, RANGAREDDY, TELANGANA - 500060** TGTEL/25/A4111